
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



నాగర్‌కర్నూల్

మంగళవారం 29, ఆగస్టు 2017 | పేజీలు 20

కమ్ముకున్న కరువు



వర్షాలు లేక ఎండుతున్న మొక్కజొన్న

ప్రకృతి కన్నెర్ర చేస్తోంది.. కరువు కమ్ముకొచ్చింది.. మొదట్లో ఊరించిన వరుణుడు కాస్త ముఖం చాటేశాడు. సాగునీటి కోసం అన్నదాత అల్లాడాల్సిన దుస్థితి నెలకొన్నది. ఓసారి అతివృష్టి, మరో సారి అనావృష్టి ఆరుగాలం కష్టించే రైతులకు అడుగడుగునా కష్టాలు మిగులుస్తోంది. వరుస కరువుతో అల్లాడుతున్న వారికి ఈయేడు కూడా నిరాశే మిగిలింది. ఖరీఫ్ ఖతమవుతున్నా నేటికీ అనుకున్న స్థాయిలో వానలు లేక ఎండుతున్న పంటలను చూసి రైతుల్లో నైరాశ్యం నెలకొన్నది.



- కరుణించని వరుణుడు
- ఎండుతున్న పంటలు
- కల్వకుర్తిలో కరువుఛాయలు
- అప్పుల ఊబిలో రైతులు

3

సెప్టెంబర్ చివరి..

ఖరీఫ్‌ను సెప్టెంబర్ చివరి నాటికి పరిగణనలోకి తీసుకుంటాం. పంటకోత ఫలితాల ఆధారంగా ప్రభుత్వ ఆదేశానుసారం నష్టపరిహారంపై సర్వే జరుగుతది. ఎండిన పంటల వివరాలను సేకరించి ప్రభుత్వానికి అందిస్తాం.

- ఏడీఏ శ్రీనివాసరాజు

సాగునీటి కోసం సమరం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీచందర్‌రెడ్డి

- జిల్లావ్యాప్తంగా అఖిలపక్షం ఆందోళనలు
- డిండికి నీటి తరలింపును అడ్డుకుంటామన్న ఎమ్మెల్యే వంశీ చంద్‌రెడ్డి

3

ఉరేసుకొని
బాలింత ఆత్మహత్య



సుమలత (ఫైల్)

- హైదరాబాద్‌లోని చంద్రాయణగుట్టలో ఘటన
- మృతురాలు వెల్దండ మండల వాసి

2

హరితహారంలో భాగస్వాములుకండి



మొక్కకు నీళ్లు పోస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

- విరివిగా మొక్కలు నాటాలి
- చెట్లే మానవ మనుగడకు జీవనాధారం
- నాటిన మొక్కలను సంరక్షించాలి
- మంత్రి జూపల్లి కృష్ణారావు

20

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హరితహారం కొల్లాపూర్ నియోజకవర్గంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా కొల్లాపూర్, పెద్దకొత్తపల్లి, పెంట్లవెల్లి మండలాల్లో ఆయన మొక్కలను నాటారు.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

● అచ్చంపేట సీఐ రామకృష్ణ



అచ్చంపేట: వినాయక చవితిని పురస్కరించుకొని పట్టణంతో పాటు సర్కిల్ పరిధిలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు జరగకుండా గట్టి చర్యలు తీసుకుంటున్నామని అచ్చంపేట సీఐ రామకృష్ణ తెలిపారు. యువత మద్యం మత్తులో ఆటంకాలు సృష్టించకుండా తగు చర్యలు చేపడుతున్నామని, డీజేలు ఏర్పాటు చేస్తే కేసులు నమోదు చేయడంతో పాటు డీజేను సీజ్ చేస్తామని హెచ్చరించారు. సోమవారం ఆయన ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించారు.

సర్కిల్ పరిధిలో వినాయక మండపాలు ఎన్ని ఉన్నాయి ?

అచ్చంపేట సర్కిల్ పరిధిలో 450 మండపాలను ఏర్పాటు చేశారు. ప్రధానంగా పట్టణంలో ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భక్తులు ఇబ్బంది పడకుండా పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశాం.

అల్లర్లు జరిగే ప్రాంతాలను గుర్తించారా ?

వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసే మండపాలలో గతంలో చోటుచేసుకున్న సంఘటనలను నెమరు వేసుకొని ఎక్కడ ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం. సర్కిల్‌పరిధిలో ఎలాంటి ప్రాంతాలు సమస్యాత్మకంగా ఏమి లేవు. యువత సంయమనం పాటిస్తే బాగుంటుందని సూచిస్తున్నాం. ఎవరైనా నిమజ్జనం సమయంలో మద్యం క్రయ, విక్రయాలు చేయడం, సేవించడం వంటివి నిషేధిస్తున్నాం.

పట్టణంలో నిమజ్జనం ఎప్పుడు నిర్వహిస్తారు ? ఏర్పాట్లు పూర్తి అయ్యాయా ?

ఈ నెల 30న నిమజ్జన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో తగు చర్యలు చేపడుతున్నాం. పూర్తి స్థాయిలో సిబ్బంది ఎప్పటికప్పుడు వినాయకులను తరలించేందుకు ఉత్సవ కమిటీలతో సంప్రదిస్తున్నాం. నిమజ్జనానికి నడింపల్లి చెరువును ఎంపిక చేసినప్పటికీ బుధవారం నాటికి నీరు చేరక పోతే డిండి ప్రాజెక్టులో నిమజ్జనం చేసేందుకు అక్కడ కూడా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నాం.

ఊరేగింపులలో డీజేలు ఏర్పాటు చేసుకోవచ్చా ?

ఎవరైనా నిబంధనలను అతిక్రమించి డీజేలను ఏర్పాటు చేస్తే డీజేలను సీజ్ చేయడంతో పాటు కేసు నమోదు చేస్తాం. భక్తి భావంతో భజనలు, కోలాటాలతో నిమజ్జన కార్యక్రమాన్ని సంతోషాల నడుమ కొనసాగించి సహకరించాలి.

'నిజమైన బ్రాహ్మణులకే ధ్రువపత్రాలివ్వాలి'

మానవపాడు: నిజమైన బ్రాహ్మణులకే కుల ధ్రువపత్రాలివ్వాలని బ్రాహ్మణ సేవా సమితి జిల్లా కార్యదర్శి ఉమాకాంత్ శర్మ కోరారు. సోమవారం మండల కేంద్రంలో తహసీల్దార్ మునెప్పకు వినతిపత్రం ఇచ్చారు. మా సంఘ నాయకులు గుర్తించిన వారికే సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరారు. ఈయన వెంట రాజారమేష్ ఉన్నారు.

ముదిరాజ్‌లను బీసీ-బీలో చేర్చాలి

● ముదిరాజ్ సంఘం డివిజన్ గౌరవాధ్యక్షుడు రంగదాస్



అచ్చంపేట: వెనకబడి ఉన్న ముదిరాజ్‌లను తెలంగాణ ప్రభుత్వం గుర్తించి బీసీ-డీ నుంచి బీసీ-బీలో చేర్చి సముచిత న్యాయం చేయాలని ముదిరాజ్ సంఘం డివిజన్ గౌరవ అధ్యక్షుడు రంగదాస్ డిమాండ్ చేశారు. ముదిరాజ్‌లలో మత్స్యకారులకే ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇవ్వడం ఎంత వరకు సమంజసమన్నారు. మత్స్యకార వృత్తి కాకుండా ఎంతో మంది మంది ముదిరాజ్‌లు ప్రభుత్వ సహాయం కోసం ఎదురు చూస్తున్నారు. ముదిరాజ్ కులస్తుల్లోని మిగతా వారిని గుర్తించి వారిని ఆర్థికంగా, సామాజికంగా ఆదుకోవాలని కోరారు. దీని కోసం ముదిరాజ్‌లు ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ముదిరాజ్ యువత, విద్యార్థి విభాగం, మహిళా విభాగాలను ఏర్పాటు చేసుకొని పోరాటానికి సిద్ధం కావాలన్నారు.

ఒకప్పటి బడి.. ఇప్పుడు గుడి

● గ్రహదోష నివారణకు అంజన్న అభయం
● వంకేశ్వర క్షేత్రానికి పెరుగుతున్న భక్తులు



ఆంజనేయ స్వామి మూల విరాట్



ఆంజనేయ స్వామి ఆలయం

పదర: మండలంలోని వంకేశ్వరం గ్రామ నడిబొడ్డునున్న బడిని 1952లో వీరాంజనేయ స్వామిగా గుడిగా ఏర్పాటు చేశారు. నాటి నుంచి తంబళ్ళ లింగయ్య, వీరమ్మల వారసత్వంగా పూజలు నిర్వహిస్తున్నారు. గత 10 సంవత్సరాల నుంచి నాగయ్యగౌడ్ గురుస్వామి ఆధ్వర్యంలో అంజన్నకు నిత్య దీపారాధన, మంగళ, శనివారాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు ఇక్కడ గ్రహ దోష నివారణకై 108 ప్రదక్షిణలు, 108 తెల్ల జిల్లెడుపూలు, తమల పాకులతో స్వామికి సమర్పించుకుంటే అనుకున్న పనులు ఇట్టే జరుగుతాయని భక్తుల నమ్మకం. కార్తీక మాసంలో స్వామి వారి సన్నిధిలో మాలధారణ 41 రోజుల తర్వాత ఇరుముడి కార్యక్రమాలు జరుగుతుంటాయి. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం సాయంత్రం భజన సంకీర్తనలు అన్నదానం, యజ్ఞాలు, వ్రతాలు నిర్వహిస్తుంటారు. అలాగే సాయిరాం భక్తులు గణపతికి, సాయిచిత్ర పటాలకు పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం వీధి వీధిన భక్తి కీర్తనలు పాడుతూ ఊరేగింపు చేస్తున్నారు. హనుమాన్ దీక్ష సమయంలో గ్రామ శివారులో ఉన్న మాచర్ల మెట్ట అంజనేయ స్వామి సన్నిధికి ప్రభను తీస్తారు. గత 10 సంవత్సరాల నుంచి స్వామి సన్నిధిలో నిత్యదీపారాధన, మంగళ, శనివారాలలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తాం. పెళ్ళికానివారు, గ్రహదోషం ఉన్న వారికి ప్రత్యేక మొక్కుబడి ఉంటుందని గురుస్వామి నాగయ్యగౌడ్ తెలిపారు.

మా తాతల నుంచి పూజలు చేస్తున్నాం

ఆలయంలో మా తాతల కాలం నుంచి దూపదీప నైవేద్యాలు నిర్వహిస్తున్నాం. 1994లో కుమారుడు వీరయ్య గురుస్వామికి మద్దిమడుగు అంజన్న సన్నిధిలో పూజారిగా నియమితులయ్యారు.. ఆలయం పేరుమీద 22 ఎకరాల భూమి ఉంది. ఊర్లో బడి లేనప్పుడు ఇదే గుడిలో చదువు చెప్పేది. సర్కారు బడి వచ్చినంకా ఆలయంలో ద్వజస్తంబం ప్రతిష్ఠించి పూజలు నిర్వహిస్తున్నం.

- తంబళ్ళ వీరమ్మ, వంకేశ్వరం

యుద్ధప్రాతిపదికన భూ సేకరణ

● ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి

వనపర్తి వ్యవసాయం: పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మాణం చేపట్టనున్న ప్రాజెక్టు భూ సేకరణ పనులు వేగంగా జరుగుతున్నట్లు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని దాచలక్ష్మయ్య కల్యాణ మండలంలో జరిగిన నియోజకవర్గ టీఆర్‌ఎస్ విస్తృతస్థాయి సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ప్రాజెక్టులను అడుగడుగునా కాంగ్రెస్ నాయకులు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ప్రాజెక్టుల నిర్మాణం పూర్తయితే పాలమూరు జిల్లా సస్యశ్యామలం అవుతుందని, అదే జరిగితే వారికి పుట్టగతులు ఉండవని కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. తెలంగాణ ద్రోహులతో కలసి ధర్నా చేయడం విడ్డూరంగా ఉందన్నారు. నాడు పోతిరెడ్డిపాడుకు నీళ్లు తీసుకువెళ్తుంటే ఎందుకు మాట్లాడలేదని పరోక్షంగా ఎమ్మెల్యే చిన్నారెడ్డిని ఉద్దే శించి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు చేపడుతుందని అన్నారు. సమావేశంలో గ్రంథాలయ చైర్మన్ బి.లక్ష్మయ్య, రాష్ట్ర సర్పంచుల సంఘం కన్వీనర్ మెంటపల్లి పురుషోత్తంరెడ్డి పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని వినాయకుడికి వినతి



వినాయకుడికి వినతి పత్రం ఇస్తున్న కాలనీవాసులు

కల్వకుర్తి అర్బన్ పట్టణంలోని 7వ వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినాయకుడికి ఏబీవీపీ నాయకుడు మల్లేష్‌యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం కాలనీవాసులు వినతిపత్రం సమర్పించారు. నాయకులకు సమస్యలను తీర్చేవిధంగా మనసు ఇవ్వాలని కోరారు. మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ కాలనీలో కనీస వసతులు కరువయ్యాని ఆవేదన వ్యక్తం చేశారు. సీసీ రోడ్లు, డ్రైనేజీలు సక్రమంగా లేవని, దీంతో దోమలు అధికమయ్యాని పేర్కొన్నారు. కాలనీలో మంచి నీటి బోరు వేసి నీటి సమస్యలు తీర్చాలని కోరారు. వర్షాకాలంలో వర్షపు నీరు ఇళ్లలోకి వస్తుందన్నారు. దీంతో కాలని వాసులు భయాందోళనకు గురౌతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు అధికారులు, ప్రతినిధులకు విన్నవించినా ఫలితం లేదన్నారు. కార్యక్రమంలో కాలనీవాసులు స్వరూప, అరుణ, అలివేల, నిర్మల, యశోద, వసంత, శామలమ్మ, శివాజి సేవాసమితి సభ్యులు చరణ్, రమేశ్, శివ, సురేందర్, అనిల్, సాయి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

డీజేలకు అనుమతి లేదు

● నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు
● కల్వకుర్తి డీఎస్పీ రమాకాంతరావు



వినాయక మండపాలను పరిశీలిస్తున్న డీఎస్పీ

కల్వకుర్తి అర్బన్:డీజేలకు అనుమతులు లేవని ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని కల్వకుర్తి డీఎస్పీ రమాకాంతరావు హెచ్చ రించారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలో పలు వినాయక మండపాలను ఎస్‌ఐ జలంధర్‌రెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. మండపాల వద్ద నిర్వాహకులు ఏర్పాటు చేసిన వసతులు, నిబంధనల ప్రకారం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు అందించారు.

బుడగ జంగాలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

పాన్‌గల్: తెలంగాణ ప్రభుత్వం బేడ బుడగజంగాలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని బుడగజంగాల వ్యవస్థాపక అధ్యక్షుడు గగనం మంతప్ప, జిల్లా అధ్యక్షుడు వీబూదినారాయణలు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మండల బుడగజంగాల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో సుమారు 300 బేడ బుడగజంగాలు నేటికి బుర్రకథలు చెపుతూ గ్రామాల్లో తిరుగుతూ పొట్టపోసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం ప్రకారంలో ఎస్సీలో 59 కులాలు ఉండగా జనాభా ప్రకారం మూడవ వంతు ఉన్న బేడ బుడగజంగాలకు ఎస్సీ కార్పొరేషన్ రుణాలు కానీ, భూమిలేని నిరుపేదలకు భూపంపిణీ లేదన్నారు. బుడగ జంగాల కళాకారులు మండలంలో 20మందికి పైగా ఉన్నా ఏ ఒక్కరికి కూడా తెలంగాణ సాంస్కృతిక సంస్థలో ఉద్యోగాలకు నోచుకోవడం లేదన్నారు. బేడ, బుడగజంగాల పిల్లలు ప్లాస్టిక్ కవర్లు, పాత ఇనుప సామాన్లు ఏరుకుంటూ చదువుకునోచుకోకుండా తమ బాల్యాన్ని వెలదీస్తున్నారన్నారు. బుడగజంగాలపై నేటికి కులవివక్షత, దాడులు, అత్యాచారాలు కొనసాగుతూనే ఉన్నాయన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా సంక్షేమ పథకాలను అమలు చేసి బేడబుడగజంగాలను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని ఇన్‌చార్జీ తహసీల్దార్ చక్రపాణికి అందజేశారు. కార్యక్రమంలో నరసింహ్మా, వీరప్ప, శ్రీనివాసులు, రామకృష్ణ, సతీష్, పాల్గొన్నారు.

క్రమశిక్షణతో చదివితేనే బంగారు భవిష్యత్తు

కోడేరు: విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే బంగారు భవిష్యత్తు ఉంటుందని డీఈఓ జనార్దన రావు అన్నారు. కోడేరు కస్తూర్బా పాఠశాలను సోమవారం ఆయన తనిఖీ చేశారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. సులువుగా విద్యను నేర్చుకోవడానికి చదవడం, రాయడం లెక్కలు చేయడం లాంటివి నేర్పించాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యా ర్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిం చాలన్నారు. అనంతరం 8వ తరగతి చదవుతున్న విద్యార్థులకు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిం చొద్దని ఉపాధ్యాయులకు సూచించారు.

కమ్ముకున్న కరువు

- వానలు లేక అల్లాడుతున్న రైతులు
- ఎండుతున్న పంటలు

కల్వకుర్తి అర్బన్: వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతుపై ప్రకృతి ప్రతి సారి కన్నెర్ర చేస్తూనే ఉంది. వరుస కరువులతో కల్వకుర్తి ప్రాంత వాసులు అల్లాడితున్నారు. ఈఖరీఫ్‌లోనైనా గట్టెక్కమా అని గంపెడాశతో ఉన్న వారికి నిరాశే మిగిలింది. ఖరీఫ్ మొదట్లో కురిసిన వర్షాలకు మొక్కజొన్న, పత్తి, కంది, ఇతర మెట్ట పంటలను రైతులు విస్తారంగా సాగు చేశారు. వరుణ దేవుడు కరుణించక పోవడంతో వేసిన పంటలు ఎండిపోతున్నాయి. మొక్కజొన్న పంట రైతుల చేతికందే పరిస్థితి లేదు. పంట పూర్తి స్థాయిలో ఎండిపోవడంతో రైతులు పెట్టిన పెట్టుబడులు సైతం మీదపడే పరిస్థితి కనిపిస్తోంది.

డివిజన్‌లో పంటల సాగు

కల్వకుర్తి డివిజన్ పరిధిలోని కల్వకుర్తి, వెల్దండ, వంగూరు, చారకొండ, ఊర్కొండ మండలాల్లో రైతులు ఖరీఫ్ ప్రారంభంలో కురిసిన వర్షాలకు పంటలను సాగు చేశారు. కల్వకుర్తిలో మొక్కజొన్న 3495 ఎకరాలలో,పత్తి 24.557 ఎకరాలలో, కందులు 635 ఎకరాలలో, వంగూరు మండలంలో మొక్కజొన్న 3355 ఎకరాలలో, పత్తి 26.794 ఎకరాలలో, కందులు 1670 ఎకరాలలో, వెల్దండ మండలంలో మొక్కజొన్న 3500ఎ, పత్తి 26.680ఎ, కందులు 1312ఎ, ఊర్కొండ మండలంలో మొక్కజొన్న 4088, పత్తి, 19.363, కందులు 390 ఎకరాలు, చారకొండ మండలంలో మొక్కజొన్న 2119, పత్తి 16.215, కందులు 250 ఎకరాలలో రైతులు సాగు చేశారు. వర్షాలు కురిసి తమకు ఈ సారైన గట్టెక్కలేమా అని భగవంతునిపై భారంవేసి పెట్టుబడులు పెట్టారు. తీరా వర్షం రాకపోవడంతో పంటలు ఎండు ముఖం పట్టాయి. అందులో మొక్కజొన్న పంట పూర్తిగా దెబ్బతింది. దీంతో మొక్కజొన్న రైతులకు తీరని నష్టం వాటిల్లింది. పత్తి పంట సైతం సక్రమంగా వర్షంలేక పోవడంతో ఎదుగుదల లేక గిటుక బారి పూతదశకు వచ్చాయి. దీంతో పెట్టుబడులు సైతం వచ్చే పరిస్థితులు లేవని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వరుస కరువులతో అల్లాడుతున్న అన్నదాత

కల్వకుర్తిలో నాలుగేళ్లుగా వర్షాలు రాకపోవడంతో కరువుతో అన్నదాత అల్లాడిపోతున్నాడు. ఎలాంటి నీటి వసతులు లేని డివిజన్‌లో పంటలన్నీ వ్యవసాయ బోర్లపైనే ఆధారపడి సాగుచేస్తారు. ఈసారి సైతం మొక్కజొన్న పూర్తిగా ఎండి పోయింది. దీంతో దిక్కుతోచని స్థితిలో రైతులు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు.

ప్రభుత్వం ఆదుకోవాలి

అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతులకు ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకోవాలని కోరుతున్నారు. కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని కల్వకుర్తి, వెల్దండ, వంగూరు, చారకొండ, ఊర్కొండ మండల రైతుల పరిస్థితిని ప్రభుత్వం గుర్తించి సహకరించాలన్నారు.

పంటలు ఎండుతున్నాయి..

వేసిన పంటలు మొత్తం వర్షం లేక ఎండిపోతున్నాయి. రెండు రోజుల క్రితం కురిసిన వర్షం వల్ల మొక్కజొన్న పంటకు ఎలాంటి ఉపయోగంలేదు. పత్తి పంటకు కొంత ఊరటనియ్యొచ్చు అయిన పెట్టుబడులు కూడా రావు. ప్రభుత్వం స్పందించి పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి.


- **రామస్వామి, రైతు, దొడ్లపల్లి**

అప్పులే మిగిలాయి...

మొదట్లో వర్షం వస్తే సంతోషంగానే పంటలు సాగు చేశాం. అందులో మూడు ఎకరాలలో వేసిన మొక్కజొన్న పంట మొత్తం ఎండిపోయింది. పెట్టుబడులు సైతం మీద పడుతున్నాయి. కరువు పరిస్థితులను ప్రభుత్వం గుర్తించి సహకరించాలి. వెంటనే నష్టపరిహారం ఇవ్వాలి

- **చెన్నయ్య, రైతు, పంజుగుల్ల**

మూడెకరాల్లో మొక్కజొన్న సాగు చేశా..



మెట్ట పంటలు వర్షం లేక ఎండిపోతున్నాయి. అందులో మూడు ఎకరాలలో సాగు చేసిన మొక్కజొన్న పూర్తిగా ఎండిపోయింది. ప్రభుత్వం ఎండిపోయిన పంటలను గుర్తించి ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలి. లేకపోతే ఎంతో మంది రైతులు ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతారు.

- **వెంకట్‌రెడ్డి, రైతు, సిలార్‌పల్లి**

వరుస కరువులే..



నాలుగేళ్లుగా వరుస కరువు వస్తోంది. పక్కనే దుందుభి నది ఉన్నప్పటికి నదిలో నీరు లేక ఒట్టిపోయింది. వర్షంపై ఆధారపడి వేసిన పంటలు చేతికి అందే పరిస్థితి కనిపించడం లేదు.

- **బాలయ్య, రైతు, వేపూర్**

సాగునీటి కోసం సమరం

- కల్వకుర్తిలో మహాధర్నా
- కొల్లాపూర్, అచ్చంపేటలో ఐక్యంగా కదిలిన విపక్షాలు

ఆంధ్రజ్యోతి, నాగర్‌కర్నూల్ : కృష్ణాజలాల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు ప్రాధాన్యతనివ్వాలని, నార్లాపూర్, ఏదుల నుంచి డిండికి నీటి తరలింపు ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా వ్యాప్తంగా అఖిలపక్షాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. కాంగ్రెస్, టీడీపీ, సీపీఐ, సీపీఎం, బహుజన సమాజ్‌పార్టీ, న్యూడెమోక్రసీ, ఎంఐఎం, తెలంగాణ జేఏసీ, పాలమూరు అధ్యయన వేదికలతో సహా దాదాపు 20 రాజకీయ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన మహాధర్నాలో విపక్షాలకు చెందిన నేతలు పాలకప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. బిజేపి మినహా మిగతా పక్షాలన్ని ఏకతాటిపైకొచ్చి నిర్వహించిన ఆందోళన కార్యక్రమం విజయవంతం కావడంతో వారిలో నూతనోత్సాహం కలిగించింది. సోమవారం జిల్లాలోని కొల్లాపూర్, అచ్చంపేట, కల్వకుర్తి నియోజకవర్గాల్లో వివిధ రాజకీయ పక్షాలు, ప్రజాసంఘాలకు చెందిన నేతలతో పాటు నిర్వాసితులు పెద్దఎత్తున తరలిరావడం విశేషం.

నీటితరలింపును అడ్డుకుంటాం

- **వంశీచంద్‌రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే**

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని నీరుగార్చే విధంగా కుట్ర చేస్తే టీఆర్‌ఎస్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని కల్వకుర్తి ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి హెచ్చరించారు. కల్వకుర్తిలో జరిగిన మహాధర్నాలో ఆయన ప్రసంగిస్తూ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వైఖరి కారణంగా సాగునీటి ప్రాజెక్టుల విషయంలో రైతులకు అన్యాయం జరుగుతుందన్నారు. కల్వకుర్తి నియోజకవర్గానికి 37వేల 774ఎకరాల ఆయకట్టును తొలగించడం వెనుక జూపల్లి హస్తం ఉందని ఆరోపించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా నార్లాపూర్ ఏదుల రిజర్వాయర్ల నుంచి డిండికి 30టిఎంసీల నీటిని తరలించాలని ప్రతిపాదించడం దక్షిణ తెలంగాణ జిల్లాల ప్రజల మధ్య చిచ్చు పెట్టడమేనని ఆయన ఆరోపించారు. మంత్రి పదవికి జూపల్లి కృష్ణారావు అనర్హుడని, తక్షణం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి మాట్లాడుతూ మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం ద్వారా కల్వకుర్తి నియోజకవర్గంలో చివరి ఆయకట్టు వరకు నీరందేదాకా ఆందోళన కొనసాగిస్తామన్నారు.

నిర్వాసితులకు న్యాయం చేయాలి

- **బీరం హర్షవర్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కొల్లాపూర్ ఇన్‌చార్జి**

ప్రాజెక్టుల కింద భూములు కొల్పోతున్న నిర్వాసితులందరికి 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని కొల్లాపూర్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బీరం హర్షవర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. కొల్లాపూర్ తహసీల్దార్ కార్యాలయం వద్ద అఖిల పక్షాల ఆధ్వర్యంలో జరిగిన ఆందోళన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టుల నిర్మాణానికి తాము వ్యతిరేకం కాదని దాని పేరిట టీఆర్‌ఎస్ ప్రభుత్వం చేస్తున్న అవినీతి వ్యతిరేకంగానే తాము న్యాయపోరాటం చేస్తున్నామన్నారు. టీడీపీ జిల్లా ఇన్‌చార్జి పగిడాల శ్రీనివాస్ మాట్లాడుతూ 2013భూసేకరణ చట్టం ప్రకారం నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. నార్లాపూర్, ఏదుల నుంచి డిండికి నీటి తరలింపుతో కొల్లాపూర్ ప్రాంత రైతాంగం తీవ్రంగా నష్టపోతుందని ఈప్రతిపాదనను తక్షణం విరమించుకోకుంటే ఆందోళనలను ఉధృతం చేస్తామన్నారు. ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా పనిచేస్తే తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని ఆయన టీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

పెండింగ్ ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేయాలి

- **వంశీకృష్ణ, మాజీ ఎమ్మెల్యే, అచ్చంపేట**

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకాలను సత్వరం పూర్తి చేయాలని అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ కోరారు. అచ్చంపేటలో అఖిలపక్షాల మహాధర్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో 90శాతం పూర్తయిన ప్రాజెక్టులను టీఆర్‌ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. డిండికి నక్కలగండి నుంచి కృష్ణాజలాలను వినియోగించుకునే అవకాశం ఉన్నప్పటికి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి గండి కొట్టడం సమంజసం కాదన్నారు. అచ్చంపేట నియోజకవర్గానికి సాగు నీటి విషయంలో ఏమాత్రం అన్యాయం జరిగినా సహించేది లేదన్నారు. టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ చారగొండ వెంకటేష్ మాట్లాడుతూ గారడి మాటలతో ప్రజలను మోసం చేయడం తప్ప టీఆర్‌ఎస్ ప్రభుత్వం సాధించిందేమి లేదన్నారు. పలు చోట్ల జరిగిన ఆందోళనక కార్యక్రమాల్లో పాలమూరు అధ్యయన వేదిక జిల్లా అధ్యక్షులు వెంకట్‌గౌడ్, టిడిపి కల్వకుర్తి నియోజకవర్గ ఇంచార్జి బాలస్వామిగౌడ్, సీపిఎం, సీపీఐ నాయకులు ఆంజనేయులు, పరుషరాములు, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి దేవని సతీష్ మాదిగ, సీపీఐ జిల్లా నాయకులు ఎండి ఫయాజ్, సీపీఎం నాయకులు ఈశ్వర్, బిఎస్పీ జిల్లా అధ్యక్షులు పస్పుల రామకృష్ణ, అచ్చంపేటలో అఖిల పక్ష నాయకులు చత్రునాయక్, పంబలి బుచ్చయ్య, విష్ణుమూర్తి, శ్రీపతిరావు, గోపాల్, దేశ్యానాయక్, మల్లేష్, కొడూరి శేఖర్, కట్ట అనంతరెడ్డి, ఏఆర్ యాదవ్, పవన్‌కుమార్, నర్సింహ్మారావు, కపిల వాయి శేఖర్, గాలి తిర్పతయ్య, తిర్పతయ్య, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి దిశగా వెంకటేశ్వర కాలనీ

- కల్చరల్ భవనానికి ఎమ్మెల్యే భూమిపూజ

అచ్చంపేట: పట్టణంలోని వెంకటేశ్వర కాలనీ అభివృద్ధి పథంలో పయనిస్తోందని ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పేర్కొన్నారు. రూ. 5లక్షల వ్యయంతో నిర్మిస్తున్న కల్చరల్ భవనానికి సోమవారం ఆయన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈకాలనీలో వివిధ వర్గాలకు చెందిన ప్రజలు జీవనం కొనసాగిస్తున్నారని, కాని అందరు ఏక థాటిపై నడవడంతో కాలనీ అభివృద్ధి వైపు పయనిస్తోందన్నారు. నగర పంచాయతీ చైర్మన్ తులసీరాం, వైస్‌చైర్మన్ రాజు, కమిషనర్ వెంకటేశ్వర్లు, టీఆర్‌ఎస్ నాయకులు మనోహర్, నర్సింహ గౌడ్, నర్సింహారెడ్డి, కోట కిషోర్, శైలజ ఉన్నారు.



కల్చరల్ భవన నిర్మాణ శిలా ఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

గృహోపకరణాల దగ్ధం

• రూ. 60 వేల ఆస్తి నష్టం



పంచనామా నిర్వహిస్తున్న రెవెన్యూ అధికారులు

ఉప్పునుంతల: మండల పరిధిలోని వెల్టూర్ గ్రామానికి చెందిన ఉప్పరి లక్ష్మమ్మ ఇంట్లో ఆదివారం రాత్రి షాట్‌సర్క్యూట్‌తో ఎలక్ట్రానిక్ వస్తువులు, దుస్తులు, బియ్యం, ధాన్యం, రూ. 10 వేల నగదు దగ్ధం అయినట్లు గ్రామస్థులు తెలిపారు. వారి సమాచారంతో ఆర్ఐ రమేష్, వీఆర్వో భాస్కర్ సోమవారం పంచనామ నిర్వహించి సుమారు రూ. 60 వేల వరకు ఆస్థి నష్టం జరిగినట్లు తెలిపారు. ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సోమవారం సంఘటనా స్థలానికి వెళ్ళి బాధితురాలికి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ప్రభుత్వం ఆదుకొని తనకు సహాయం చేయాలని బాధితురాలు లక్ష్మమ్మ కోరారు. ఆయన వెంట తిప్పర్తి నర్సింహ్మారెడ్డి, సర్పంచ్ జంగయ్య, అచ్చంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగమయ్య తదితరులు ఉన్నారు.

నేషనల్ కిక్ బాక్సింగ్ పోటీలకు రెఫరీగా ఎంపిక



శేఖర్

వనపర్తి సాంస్కృతం: చత్తీస్‌గడ్ రాష్ట్రంలోని రాయ్‌పూర్‌లో సెప్టెంబర్ 6 నుంచి 11 వరకు జరిగే కిక్‌బాక్సింగ్ పోటీలకు రెఫరీగా వనపర్తికి చెందిన గొజురియో మరియు కిక్ బాక్సింగ్ అకాడమీ మాస్టర్ కరాటే శేఖర్ ఎన్నికయ్యారు. ఈ పోటీల్లో సెమీ కాంటాక్ట్, లైట్ కాంటాక్ట్, సీనియర్ పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ పోటీలకు తెలంగాణ నుంచి శేఖర్ ఎంపికయ్యారని, ఆయన గతంలో ఢిల్లీ హర్యానా కలకత్తా, పూణే, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలలో రెఫరీగా వ్యవహరించినట్లు తెలిపారు. శేఖర్‌ను తెలంగాణ రాష్ట్ర కిక్ బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు సి. రామాంజనేయులు, సెక్రెటరీ మహిపాల్, సభ్యులు అతన్ని అభినందించారు.

సూగూరులో గీత కార్మికుడి మృతి

పెబ్బేరురూరల్: మండల పరిధిలోని సూగూరు గ్రామంలో పురుషోత్తంగౌడ్(33) అనే గీతా కార్మికుడు మృతి చెందాడు. కుటుంబ సభ్యుల కథనంప్రకారం ప్రతిరోజు కల్లుఈతవనంలోకి పోయేవాడని సోమవారం ఉదయం ఈతవనంలో చెట్లనుంచి కింద పడి పోయాడని అక్కడ నుంచి ఇంటికి తీసుకొచ్చారని కానీఅప్పటికి మృతిచెందినట్లు వారు తెలిపారు. పురుషోత్తంగౌడ్ భార్య, ఒక కూతురు, కుమారుడు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవాన్ని వనపర్తి ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఓడిరమేష్ తెలిపారు. మృతుని కుటుంబాన్నిప్రభుత్వం ఆదుకోవాలని జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు బి.శ్రీనివాస్ గౌడ్, సూగూరు సర్పంచు రాజశేఖర్‌గౌడ్ కోరారు.

నారాయణపేటలో చోరీ

• 4 తులాల బంగారం, పదివేల నగదు

నారాయణపేటటౌన్: పట్టణంలోని హజీఖాX పేటలో నివాసముంటున్న కులకర్ణి రాఘవేందర్‌రావ్ నివాసంలో ఆదివారం అర్థ రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి నాలుగు తులాల బంగారం, రూ. పదివేల నగదు, సెల్‌ఫోX అపహరించుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళితే అదే కాలనీలో నివాసముంటున్న కులకర్ణి రాఘవేందర్ ఈనెల 26న సాయంత్రం 6గంటల ప్రాంతంలో మహబూబ్‌నగర్‌కు కుటుంబసభ్యులతో వెళ్లాడు. తిరిగి 27తేదీ రాత్రి 2.15 గంటలకు ఇంటికి రాగా అప్పటికే ఇంటికి వేసిన తాళం పగులగొట్టి ఉందని చెప్పారు. ఇంట్లోకి వెళ్లి స్టోర్ రూంలోని బీరువాను తెరిచి చూడగా రెండు తులాల గొలుసు, తులం బంగారం గొలుసు, తులం నక్లెస్, ఐదు గ్రాముల బంగారు రింగులు, పది వేల నగదు, సెల్‌ఫోX ను ఎత్తుకెళ్లినట్లు ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అదేరోజు రాత్రి సబ్ రిజిష్టర్ కార్యాలయంలో కూడా దొంగలు పడ్డారని తెలిసింది. అక్కడికి వెళ్లిచూస్తే కార్యాలయానికి వేసిన తాళం విరగొట్టి లోపలికి ప్రవేశించారేకానీ ఎలాంటి చోరి జరగలేదు. తన ఇంట్లో దొంగతనం చేసిన వ్యక్తులను గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేయగా ఫిర్యాదు మేరకు ఎస్ఐ మధుసుదX గౌడ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

డిసెంబర్ చివరిలో తాగునీరు

• రాష్ట్రపంచాయత్ రాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



మొక్కకు ట్రీగార్డు ఏర్పాటు చేస్తున్న మంత్రి

చిన్నంబావి: తెలంగాణలోని అన్ని గ్రామాలకు మిషన్ భగీరథలో బాగంగా వాటర్ ట్యాంకుల నిర్మాణం పూర్తి చేసి డిసెంబర్ చివరి నాటికి ఇంటింటికి తాగునీటిని అందిస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి జూ పల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం ఆయన మండలంలోని వెలగొండ, దగడపల్లి, పెద్దదగడ, చిన్నంబావి, లక్ష్మిపల్లిలోని పెబ్బేరు-కొల్లాపూర్ రహదారిపై హరితహారంలో బాగంగా మొక్కలు నాటారు. ఆయన మాట్లాడుతూ ప్రతిపల్లెకు మంచినీటిని అందించడానికి గ్రా మాలలో ట్యాంకుల నిర్మాణం అక్టోబర్ చివరి నాటికి పూర్తి చేసి డిసెంబర్‌లో ప్రతి గ్రామంలోని ఇంటింటికి తాగునీరు అందిస్తామని తెలిపారు. వెలగొండ గ్రామంలో మధ్యాహ్న బోజన బిల్లుల పెండింగ్ డబ్బుల గురించి మహిళ సంఘం సభ్యులు మంత్రి దృష్టికి తీసుకువాచ్చారు. వివిధ గ్రామాలలో కాల్వలపై ఉన్న కల్వర్టుల నిర్మాణం గురించి, వెలగొండ,కొప్పునూర్, దగడపల్లి పాఠశాల విద్యార్థులు తరగతి గదుల శిథిలావస్థ గురించి అడిగిన ప్రశ్నలకుమంత్రి సమాధానం ఇస్తూ వంట బిల్లులను త్వరలో చెల్లిస్తామని, రైతులకు ఆయకట్టు రోడ్లు, కల్వర్టుల నిర్మాణం పూర్తి చేస్తామని, పాఠశాలలోని శిథిలావస్థలో ఉన్న గదులను గుర్తించి నూతనంగా తరగతి గదులను నిర్మిస్తామని పేర్కొన్నారు. హరిత హారంలో ప్రతి గ్రామంలో 40 వేల మొక్కలకు తక్కువ కాకుండా మొ క్కలు నాటాలని అధికారుల ను ఆదేశించా రు. వచ్చే నెలమొదటివారం 2,3 తేదీలలో మండలంలోని దగడపల్లి, పెద్దదగడ గ్రామాలలో పర్యటిస్తానని పెండింగ్ పనులపై సమీక్షిస్తానని తెలిపారు. కార్యక్రమంలో జేసీ నిరంజన్‌రావు, జిల్లా అటవీశాఖ అధికారి ప్రకాష్, సెక్షన్ అధికారి రాజశేఖర్, ఎంపీడీవో అఫ్జలోద్దీన్, ఏపీవో అక్తర్ ఉన్నిసాబేగం, ఏపీఎం వెంకటేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంచంద్రారెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యుడు కృష్ణప్రసాద్, సర్పంచులు వసంతలక్ష్మి, ఖాధర్, బీచుపల్లి, ప్రభావతమ్మ,ప్రమీలమ్మ, సొసైటీ చైర్మన్ జగ్గారి శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తాం

• ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్ధన్‌రెడ్డి



మాట్లాడుతున్న కాటేపల్లి జనార్ధన్ రెడ్డి

కొత్తకోట: రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్ధX రెడ్డి అన్నారు. సోమవారం దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వేంకటేశ్వర్‌రెడ్డితో కలసి ఎమ్మెల్సీ కొత్తకోటకు వచ్చారు. మండల ప్రజాపరిషత్ ప్రొఫెసర్ జయశంకర్ సమావేశ మందిరంలో పీఆర్‌టీయూ సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కాటెపల్లి మాట్లాడుతూ దేశ భవిష్యత్ తరగతిగదిలో నిర్మాణం అవుతున్న సంగతిని అందరూ గుర్తుంచుకోవాలని సూచించారు. పాఠశాలలో నిరాబండరంగా ఉపాధ్యాయులు విద్యాబోధన కొనసాగించినపుడే మంచి సమాజ నిర్మాణం అవుతుందన్నారు. దశాబ్ద కాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయులు సమస్యలను సీఎం కేసీఆర్ పరిష్కరిస్తున్నారని చెప్పారు. రూ. 4,500 కోట్ల పీఆర్సీ బకాయిలను చెల్లించడం జరిగిందన్నారు.

ప్రజలను మభ్య పెడుతున్న కాంగ్రెస్ టీడీపీ నాయకులు : ఎమ్మెల్యే ఆల

ప్రాజెక్టులపై కాంగ్రెస్, టీడీపీ నాయకులు ప్రజలను మభ్య పెట్టడానికి ధర్నాలు చేపట్టడం శోచనీయమని ఎమ్మెల్యే ఆలవేంకటేశ్వ ర్ రెడ్డి అన్నారు. సీఎం కేసీర్ రైతులకు సాగు నీరు అందించడానికి పెండింగ్ పనులను పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటుంటే ఓర్వలేని కాంగ్రెస్ నేతలు కోర్టుల్లో కేసులు వేస్తున్నారనీ పేర్కొన్నారు. అనంతరం ప్రతిభ కనబర్చుతున్న 11 మంది విద్యార్థులకు పీఆర్‌టీయూ సంఘం నాయకులు నగదు అందజేసీ సత్కారించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుంత మౌనిక, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేశ్వరమ్మ, సర్పంచX చెన్నకేశవరెడ్డి, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి శివకుమార్, వరప్రసాద్, చంద్రశేఖర్, సునిల్ కుమార్, గోపాల్, సత్యానారయణ, విజయ బాస్కర్, జ్ఞానేశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

బెల్లంపానకం ధ్వంసం

వనపర్తి క్రైం: ఎక్సైజ్ సూపరింటెండెంట్ విజయ్‌భాస్కర్‌గౌడ్ ఆదేశాల మేరకు సోమవారం ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు కొత్తకోట మండలంలోని పలు తండాలలో దాడులు నిర్వహించి 500 లీటర్ల బెల్లపానకం ధ్వసం చేసి 12 లీటర్ల నాటుసారాను స్వాదీనం చేసుకున్నారు. నాచారంపేటలో తండాలో సారా అమ్ముతున్నారనే సమాచారంతో దాడులు చేసి సారా తయారు చేస్తున్న మూడావత్ గొబ్రె, రాములు, శాంతమ్మపై కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ ఎస్సై వెంకట్రాములు తెలిపారు. సారా విక్రయిస్తే పీడియాక్టు కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ దాడులలో హెడ్‌కానిస్టేబుల్ భగవంత్‌గౌడ్, కొండన్న, దన్‌రాజ్, లక్ష్మి పాల్గొన్నారు.

ఘనంగా గణపయ్య పూజలు

భూత్పూర్: మండలకేంద్రంలోని అన్ని గ్రామాల్లో వినాయక చవితి వేడుకల్లో సోమవారం నాలుగోరోజు ఘణంగా వినాయకుడికి పూజలకు నిర్వహించారు. మండల కేంద్రంలోని రామలింగేశ్వర ఆలయంలో యువకులు ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద హోమాన్ని నిర్వహించారు. వివిధ గ్రామాల్లో గణపయ్య మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి దేవాలయ కమిటీ యువకులు అన్నదానం నిర్వహించారు. ఈ వేడుకల్లో దంపతులు ప్రకాశX , మల్లేష్, ప్రవీణ్, రామేశ్వర్‌రెడ్డి, ఆలయ పూజారి మంజునాథ్, తదితరులు పాల్గొన్నారు.

తప్పిన ముప్పు

• ప్రమాదపుటంచున ఫేస్-1 ఎత్తిపోతల పథకం
• 14 మీటర్ల మేర చేరిన ఊట నీరు
• నీటిని తోడిపోసేందుకు చర్యలు తీసుకుంటున్న అధికారులు



నెట్టెంపాడు ఫేస్-1 యూనిట్

(ఆంధ్రజ్యోతి, గద్వాల): రెండు లక్షల ఎకరాల సాగునీరు అందించే నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం ఫేస్-1 యూనిట్‌లో ఊట నీరు చేరి ఉనికికి భంగం వాటిల్లే పరిస్థితి ఏర్పడింది. నెట్టెం పాడు ఫేస్-1 యూనిట్‌లో ఊటనీటిని ఎత్తిపోయ డానికి ఆరుపంపులు పని చేసాయి. ఇవి నిరంతరం నడుస్తుండాలి. ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంట వరకు నడిచిన ఊట నీటిని ఎత్తిపోసే పంపులు పని చేయడం ఆగిపోయాయి. ప్రాజెక్టు నిర్వహణ ఇంజనీర్లు ఆదమరుపు వల్లే రూ.340కోట్ల విలువ చేసే యూనిట్‌కే ప్రమాదం వాటిల్లే పరిస్థితి వచ్చింది. ఊట నీరును ఎప్పటికప్పుడు ఎత్తిపో యడానికి అటోమెటిక్ (సెన్సార్) పద్ధతిలో కొనసాగే ఆరు మోటార్లు ఉన్నాయి. ఊట నీరు పెరిగిన వెంటనే సెన్సార్ ద్వారా ఈ పంపులు నడుస్తాయి. పంపులు పని చేస్తున్నాయా లేదా అని ఆదివారం సాయంత్రం 6గంటల ప్రాంతంలో పర్యవేక్షక ఇంజనీరు పరిశీలించగా అప్పటికే ఆరు పంపులు మునిగిపోయాయి. సెన్సార్లు పని చేయకుండా పోయాయి. గంటకు రెండు ఇంచుల రీతిలో నీరు పెరుగుతూ వచ్చి 14 మీటర్ల మేర నీరు చేరింది. మరో మూడు మీటర్లు ఇదే క్రమంలో పెరిగితే యూనిట్ మెత్తం పనిచేసే పరిస్థితి ఉండదు. పర్యవేక్షక ఇంజనీరు వెంటనే పటేల్ మెయింటెనెXస కంపెనీకి చెందిన ఇంజనీర్లు, ఇరిగేషX శాఖ ఉన్నతాధికారు లకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఇరిగేషX శాఖ మంత్రి హ రీశX రావు వెంటనే ఉన్నతాధికారులను అప్రమత్తం చేశారు. ఈఎX సీ మురళీ . దర్ రావు, సీఈ ఖగేం దర్, ఇరిగేషX ఓఎస్‌డీ శ్రీధర్‌దేశX పాండే హైద్రాబాద్ నుంచి హుటాహుటిన వచ్చి పరిస్థితిని సమీక్షించారు. వెంటనే ఊట నీటిని పంపుల ద్వారా బయటకు తోడించి ఊట నీరు ఎక్కడి నుంచి వస్తోందనే విషయాన్ని తెలుసు కోవడానికి ప్రయత్నాలు చేస్తు న్నారు. ఇరిగేషX అధికారులు ఎప్పటికప్పుడు ఎత్తిపోతల పథకాలను పరిశీలించి, వాటి మెయింటెనెXస్‌పై చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. పటేల్ నిర్వహణ సంస్థ నేటికి మెయింటెనెXస వర్క్ చేస్తోంది. ఈ సంస్థకు సంబంధిం చిన ఇంజనీర్లు ఎలాపని చేస్తున్నారనే విషయంపై ఆరాతీయాల్సిన ఇరిగేషX అధికారులు పట్టించుకోలేదనే ఆరోపణలు వినిపిస్తు న్నాయి. ఆదివారం ఉదయం నుంచే సమస్య తలెత్తినా ఉన్నతాధి కారులకు తెలియకుండా పటేల్ కంపెనీకి చెందిన సిబ్బంది పంపులు సరిచేసే ప్రయత్నం చేశారు. ఆతర్వాత పరిస్థితిలో మార్పు కనిపించకపోవడంతో ఎట్టకేలకు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో అధికారులు హుటాహుటిన హైద్రాబాద్ నుంచి తరలివచ్చారు. 2012 నుంచి ఎలాంటి ఆటంకాలు లేకుండా నడుస్తున్న నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో సీపేజ్ వాటర్ ఎందుకు ఎక్కువగా వస్తోందనే విషయం ఇరిగేషX అధికారులతో పాటుపటేల్ కంపెనీకి చెందిన ఇంజనీర్లు కూడా అంతుచిక్కడం లేదు. ఆదివారం రాత్రి సమాచారం అందుకున్న ఇరిగేషX శాఖ మంత్రి హరీశX రావు, ఇరిగేషX శాఖ ఉన్నతాధికారులందరిని అప్రమత్తం చేశారు. ఇందుకు అవసరమైన మోటార్లను కల్వకుర్తి నుంచి తెప్పించి ఊటనీరును ఎత్తిపోయాల్సిందిగా ఆదేశించారు.

సమాజ సేవలో భాగస్వాములు కావాలి

కల్వకుర్తి అర్బన్: ఉద్యోగులు పదవీ విరమణ అనంతరం సమాజ సేవలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి కోరారు. గుండూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎంగా పనిచేస్తున్న జి.శివ రామశర్మ పదవీ విరమణ కార్యక్రమం సోమవారం జరిగింది. ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ మంత్రి రాములు, ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి, ప్రజాకవి గోరటి వెంకన్న, పల్లెల్ల మోహన్‌రావు హాజరై హెచ్‌ఎం సేవలను కొనియాడారు.

సినిమా గైడ్

పార్థసారథి- నేను రాజు నేనే మంత్రి
అశోక - లై
నేషనల్ -జయ జానకి నాయక

సబ్‌స్టేషన్‌కు కోనేటిపూర్ పేరు పెట్టాలి

• గ్రామస్థుల ఆందోళన • ఉపాధి కల్పించాలని డిమాండ్



సబ్‌స్టేషన్ వద్ద ఆందోళన చేస్తున్న స్థానికులు

వంగూరు: కోనేటిపూర్‌లో నూతనంగా నిర్మిస్తున్న 400 కేవీ సబ్‌స్టేషన్‌ పేరు మార్చి, అందులో స్థానికులకే పని కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం గ్రామస్థులు ఆందోళన చేపట్టారు. పనులను అడ్డుకున్నారు. సర్పంచ్‌లు వేముల వెంకటేశ్వర్‌రావు, పుల్లయ్య, కోట్ల శ్రీనివాస్‌రావులు మాట్లాడుతూ సబ్‌స్టేషన్ నిర్మాణానికి కావాల్సిన భూములను తమ గ్రామ రైతుల ద్వారా ఇప్పించి సహకరించామని, అయినా సబ్‌స్టేషన్‌కు తమ గ్రామం పేరుపెట్టకుండా పొరుగు జిల్లాలోని డిండి పేరు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. అర్హులైన స్థానికులకు పని కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జగన్, శ్రీశైలం, వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

బొల్లంపల్లిలో బోరు డ్రిల్లింగ్

వెల్దండ: మండలంలోని బొల్లంపల్లి గ్రామ పంచాయతీ కల్యాణ వంగు తండాలో సోమవారం ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక నిధులతో బోరు డ్రిల్లింగ్ పనులను టీఆర్‌ఎస్ నాయకులు ప్రారంభించారు. గ్రామాల్లో, తండాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు నారాయణరెడ్డి విశేష కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెంకటయ్యగౌడ్, సింగిల్‌విండో చైర్మన్ మోహన్‌రెడ్డి , ఎంపీటీసి జయప్రకాష్, ఉప సర్పంచ్ అంజయ్య పాల్గొన్నారు.

అజిలాపూర్‌లో గణేష్ నిమజ్జనం

వెల్దండ: మండలంలోని అజిలాపూర్ గ్రామంలో వాసవీక్లబ్, ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి సోమవారం నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు. భజనలతో ఊరేగింపుగా గణనాధుడిని తీసుకుని వెళ్లి స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో వాసవీక్లబ్ అధ్యక్షుడు పూరి రమేష్, వాస తిర్పతయ్య, అరుణ్, అఖిల్, రవి, లక్ష్మయ్య పాల్గొన్నారు.

మెడిసిన్ ర్యాంకర్‌కు సన్మానం

వెల్దండ: మెడిసిన్‌లో జాతీయ, రాష్ట్ర స్థాయిలో 63941, 2860 ర్యాంకులు సాధించిన .మండలంలోని చౌదర్‌పల్లి గ్రామ పంచాయతీ పల్గుతాండాకు చెందిన ముడావత్ ప్రియాంకకు ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి సన్మానించారు. బాలికను అభినందించి శాలువాలతో సత్కరించి ప్రోత్సహించారు. ప్రియాంక తల్లిదండ్రులు మోతీలాల్, వందనలను సైతం సైతం సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్వత్‌రెడ్డి శేఖర్, తిరుపతి, గోపాల్ ఉన్నారు.

చౌదర్‌పల్లిలో ముదిరాజ్ మహాసభ కమిటీ

వెల్దండ: మండలంలోని చౌదర్‌పల్లి గ్రామంలో సోమవారం ముదిరాజ్ మహాసభ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గోపాల్, ఉపాధ్యక్షుడిగా చెన్నయ్య, శేఖర్, ప్రధానకార్యదర్శిగా కృష్ణయ్య , కోశాధికారిగా వెంకట్‌నారి, సహాయకార్యదర్శిగా వెంకటయ్య, శ్రీరాములులతోపాటుగా మరికొందరిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి చెన్నయ్య పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ భవనానికి భూమి పూజ

ఊర్కొండ: మండల కేంద్రంలో రూ13.50 లక్షలతో చేపట్టిన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి సోమవారం సర్పంచ్ మ్యాకల శ్రీనివాసులు, టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు గోపాల్‌రెడ్డిలు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు నిర్మళమ్మ, ఉప సర్పంచ్ సుగుణమ్మ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ప్రజావాణికి దరఖాస్తులు నిల్

చారకొండ/ఊర్కొండ: చారకొండ, ఊర్కొండ మండల కేంద్రాల్లోని తహసీల్దార్ కార్యాలయాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఒక్క దరఖాస్తు కూడా రాలేదని అధికారులు తెలిపారు. తెలిపారు. ప్రజలు నేరుగా వచ్చి సమస్యలపై దరఖాస్తు చేసుకుంటే వాటిని పరిశీలించి తక్షణమే పరిష్కారానికి చర్యలు తీసుకుం టామని అన్నారు. కార్యక్రమంలో చారకొండ డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి, ఊర్కొండ తహసీల్దార్ రాంరెడ్డి, ఆర్‌ఐ శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

సాగునీటి విషయంలో అన్యాయం చేస్తే ఊరుకోం

- **నల్గొండకు నీటి తరలింపును ఆపేయాలి**
- **ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి**
- **టీజేఏసీ ఆధ్వర్యంలో కల్వకుర్తిలో మహాధర్నా**
- **అధిక సంఖ్యలో తరలివచ్చిన రైతులు**



ఆర్డీఓకు వినతిపత్రం ఇస్తున్న మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి

కల్వకుర్తి అర్బన్: కల్వకుర్తి ప్రాంతానికి సాగునీటి విషయంలో అన్యాయం జరిగితే సహించే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే చల్లావంశీచంద్‌రెడ్డి హెచ్చరించారు. పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం ముందు టీ జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం మాజీ ఎమ్మెల్యే ఎడ్మకిష్టారెడ్డి అధ్యక్షతన మహా ధర్నా నిర్వహించారు. వంశీచంద్‌రెడ్డి మాట్లాడుతూ కేఎల్‌ఐ పనులను వేగవంతం చేసి నాలుగో లిఫ్టును చేపట్టి చివరి ఆయకట్టు వరకు నీరు అందించాలని, పీఆర్‌ఎల్‌ఐని రెండు భాగాలుగా చేసి పూర్తి ఆయకట్టుకు నీరు పారించాలని, నార్లాపూర్ నుంచి అక్రమంగా నీటిని డిండి ద్వారా నల్లగొండకు తరలించడం ఆపివేయాలని డిమాండ్ చేశారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం, పీఆర్‌ఎల్‌ఐ విష యంలో జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు తీరని అన్యాయం తలపెట్టారని, ఆయనకు స్థానిక అధికార పార్టీ నాయకులు అండగా నిలుస్తున్నారని ఆరోపించారు. జీవో నెం107 ప్రకారంగా డిండి ప్రాజెక్టుకు శ్రీశైలం నుంచి నీటి తరలింపు చేపట్టాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి మాటమీద నిలబడి కల్వకుర్తి ప్రాంతానికి సాగునీటి విషయంలో న్యాయం చేయాలని కోరారు. భూ నిర్వాసితులకు, గ్రామంలో ఉండే కూలీలకు సైతం న్యాయమైన పరిహారం అందించాలన్నారు. ఎడ్మకిష్టారెడ్డి మాట్లాడుతూ పాలమూరు జిల్లాకు హక్కుగా రావాల్సిన నీటిని ఇతర ప్రాంతాలకు తరలిస్తే ఊరుకోమన్నారు. నల్లగొండ జిల్లాకు సాగునీటి విషయంలో తాము వ్యతిరేకం కాదన్నారు. కార్యక్రమంలో టీజేఏసీ నేతలు బాలస్వామిగౌడ్, వెంకట్ గౌడ్, ఆంజనేయులు, రాజేందర్, జంగయ్య, దుర్గాప్రసాద్, పరశు రాములు, గంగాధర్, అశోక్, విజేందర్‌రెడ్డి, జగన్, నాగుల వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ షాహెద్, ఆమనగల్లు జడ్పీటీసీ సభ్యుడు కండె హరి ప్రసాద్, కౌన్సిలర్లు సౌజన్య, శ్రావణి, రైతులు పాల్గొన్నారు.

మండల సభలో సమస్యల వెల్లువ

- **అధికారులు సహకరించడం లేదని సభ్యుల ఆవేదన**
- **ఈజీఎస్ సిబ్బందిపై ఎమ్మెల్యే ఆగ్రహం**
- **భూ సర్వేలో అధికారులంతా పాల్గొనాలి**



సభలో సమస్యలను ప్రస్తావిస్తున్న సర్పంచ్ వెంకటేశ్వర్‌రావు

వంగూరు: ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు సహకరించడం లేదని మండల సభలో సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం వంగూరులోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ భాగ్యలక్ష్మి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గువ్వలబాల్‌రాజు, జడ్పీటీసీ సభ్యుడు భీముడునాయక్‌లు హాజరయ్యారు. ముందుగా అభివృద్ధి పనులపై అధికారులతో శాఖలవారీగా సమీక్షించారు. గ్రామాల్లో నెలకొన్న తాగునీటి ఎద్దడిని నివారించేందుకు వాటర్‌ట్యాంకర్లను ఏర్పాటుచేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, అయితే 7 నెలలుగా బిల్లులు రావడం లేదని సర్పంచ్‌లు వెంకటేశ్వర్‌రావు, రాంకొండ, పుల్లయ్య, శంకర్‌లు ప్రస్తావించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే పెండింగ్ బిల్లులను మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఏఈని ఆదేశించారు. జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అలాగే గ్రామాల్లో మరుగుదొడ్లు నిర్మించుకొని నెలలు గడుస్తున్నా లబ్ధిదారులకు బిల్లులు రావడం లేదని ఎంపీటీసీ సభ్యుడు నర్సింహారెడ్డి, నారమ్మ, సర్పంచ్ పుల్లయ్యలు సభ దృష్టికి తెచ్చారు. అనంతరం ఎమ్మెల్యే ఈజీఎస్ సిబ్బందితో మాట్లాడుతూ ఉపాధి పనుల్లో పురోగతి లేదని, ఏమి చేస్తున్నారంటూ ఆగ్రహంవ్యక్తం చేశారు. టెక్నికల్ అసిస్టెంట్ పర్వతాలుపై చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో జయసుధను ఆదేశించారు. అభివృద్ధి సంక్షేమంపై దృష్టి సారించాలి గ్రామాలాభివృద్ధిలో అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలను వర్తింపజేయాలన్నారు. విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సెప్టెంబర్ 1 నుంచి జరిగే భూ సర్వేలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని ఆదేశించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్‌ రాజశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ చక్రునాయక్, ఎంఆర్‌ఒలు సుశీల్‌కుమార్ నర్సయ్య, ఏపీడీ గోవిందరాజు, ఏడీ, శ్రీనివాసులు, శ్రీనివాస్‌రాజు, ఏవో తానుజ, ఎంతవో శంకర్‌నాయక్, ప్రత్యేక అధికారి భాలమణి, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా గంగమ్మ బోనాలు

చారకొండ: మండలంలోని జూపల్లి గ్రామంలో సోమవారం ముదిరాజులు కులపెద్దల ఆధ్వర్యంలో గంగమ్మ బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలో మహిళలు నెత్తిన అలంకరించిన బోనాల కుండలను పెట్టుకుని ఆటపాటతో ఊరేగింపుగా కులదైవమైన గంగమ్మ ఆలయం వద్దకు చేరుకొన్నారు, ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో శ్రీను, రామస్వామి, అల్లాజి, దేవేందర్, రాంచేంద్రి, వెంకటయ్య, కులపెద్దలు పాల్గొన్నారు.



బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న ముదిరాజ్‌లు

పంటలను పరిశీలించిన ఏడీ

వంగూరు: మండల కేంద్రంలో రైతు వెంకటయ్య సాగు చేస్తున్న కంది పంటను సోమవారం ఏడీ, శ్రీనువాస్‌రాజు, ఏవో తానుజలు పరిశీలించారు. అంతర్‌పంటగా కంది పంటను సాగు చేయాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఏఈవో అప్సర పాతిమ, రైతులు ఉన్నారు.

టీజేఎంయూ డిపో కార్యదర్శిగా రంగయ్య

కల్వకుర్తి అర్బన్: పట్టణంలోని ఆర్టీసీ డిపోలో సోమవారం టీజెఎంయూ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా ఎన్.రంగయ్య, అధ్యక్షుడిగా శంకర్, కోశాధికారిగా వాజీద్‌ఖాన్, ఉపాధ్యక్షుడిగా వెంకటయ్యతో పాటు 28 మంది సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో టీజెఎంయూ రీజియన్ అధ్యక్షుడు నజీర్ అమ్మద్, రీజనల్ కార్యదర్శి నాగేంద్రం నాయకులు రాములు, ఎంఎన్‌రావు పాల్గొన్నారు.

గణనాథుడికి నిత్య పూజలు



అన్నదానం చేస్తున్న కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాశ్ రావు

కల్వకుర్తి అర్బన్: పట్టణంలోని ఆయా కాలనీల్లోని మండపాల్లో ప్రతిష్ఠించిన గణనాథుడు నిత్య పూజలందుకుంటున్నారు. సూర్యలత కాటన్‌మిల్ ఆవరణలో ఏర్పాటు చేసిన వినాయకుడు వద్ద సోమవారం కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాశ్ రావు ఆధ్వర్యంలో పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తి మార్గాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ యువజన విభాగం మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి

లింగాల: హరితహారంలో భాగంగా నాటిన ప్రతి మొక్కను సంరక్షించేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఎంపీపీ చీర్ల మంజుల, జడ్పీటీసీ మాకం పార్వతమ్మ కోరారు. సోమవారం లింగాల, చెన్నంపల్లి రహదారి వెంట మొక్కలు నాటి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న హరితహారంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. మండలంలో దాదాపు రెండు లక్షల 39 వేలపై చిలుకు మొక్కలను నాటినట్లు వారు తెలిపారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటప్రసాద్, ఏపీఓ తాండ్ర భాస్కర్, ఈసీ చందన, ఫీల్డ్ అసిస్టెంట్లు శ్రీకాంత్, స్వామి, కృష్ణ, టీఆర్‌ఎస్ నాయకులు కోనేటి తిరుపతయ్య, పీ. మల్లయ్య, చీర్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భూ సర్వేను బాధ్యతగా తీసుకోవాలి : ఎమ్మెల్యే

అచ్చంపేట: దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం భూ సర్వేను చేపట్టనుందని, నాయకులు, కార్యకర్తలు బాధ్యతగా తీసుకొని అధికారులకు సహకరించాలని ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. సోమవారం సాయంత్రం అచ్చంపేటలోని కందూర్‌ఎల్లయ్య ఫంక్షన్ హాల్ నందు నియోజకవర్గ స్థాయి ప్రజా ప్రతినిధులు, నాయకులు సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా ప్రభుత్వ పథకాలు అమలు తీరు, సమస్యలు, అధికారుల పనితీరు తదితర అంశాలపై చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ తులసీరాం, వైస్ చైర్మన్ బందం రాజు, ఎంపీపీలు పర్వతాలు, మంజుల, భాగ్యలక్ష్మి, జడ్పీటీసీ మాకం పార్వతమ్మ, సీనియర్ నాయకులు మనోహర్, సీఎం రెడ్డి, సర్పంచ్‌లు నర్సింహాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తీజ్ వేడుకలు

అచ్చంపేట అర్బన్: మండల పరిధిలోని ఘన్‌పూర్ తండాలో మొల్కల పండగ చివరి రోజు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నేనావత్ తేజా నాయక్, గ్రామ పెద్దలు బాలునాయక్, సరిలాల్, అనితాబాయి, మౌనికా బాయి, లక్ష్మీ, వైఎస్‌ఆర్ సీపీ జిల్లా కన్వీనర్ పాత్లావత్ రమేష్‌నాయక్, గ్రామంలోని ఆడపడుచులు, యువకులు, వృద్దులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి : జడ్పీటీసీ

లింగాల: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించేందుకు కృషి చేయాలని జడ్పీటీసీ మాకం పార్వతమ్మ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ క్రీడలను జడ్పీటీసీతోపాటు ఎస్సై విష్ణు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మండల స్థాయి నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడల్లో రాణించాలని కోరారు. ఈ క్రీడల్లో లింగాల, అంబట్‌పల్లి, కేజీబీవీ, గురుకుల పాఠశాలల విద్యార్థులు పాల్గొంటున్నట్లు ఎంఈఓ పాండు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీలు పాండు, భాస్కర్ గౌడ్, పద్మ, నీలాబాయి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం: అనిల్

పదర: గ్రామాలభివృద్ధి జరిగినప్పుడే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, అందుకే క్షేత్ర స్థాయిలో అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని టీఆర్‌ఎస్ మండల అధికార ప్రతినిధి అనిల్ అన్నారు. ఆయన సోమవారం మండల కేంద్రంతో పాటు అనుబంధ గ్రామమైన కోడోనిపల్లిలో ఈజీఎస్ నిధుల ద్వారా పదిలక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాయ శ్రీనివాసులు, ఎంపీటీసీ రాంబాబు, రామ్మూర్తి, టీఆర్‌ఎస్ నాయకులు కొయ్యల వెంకటయ్య, నీలం రాజయ్య, అంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'నంద్యాల గెలుపు తెలంగాణకు మలుపు'

అచ్చంపేట: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నంద్యాల ఉప ఎన్నికల్లో భారీ మెజార్టీతో టీడీపీ గెలుపొందడంతో సోమవారం అచ్చంపేట డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అచ్చంపేట టీడీపీ ఇంచార్జీ చారకొండ వెంకటేష్ ఆధ్వర్యంలో బాణా సంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ గెలుపు నంద్యాల గెలుపు తెలంగాణకు మలుపు లాంటిదని, ఆ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో రాబోయేరోజులలో టీడీపీ పూర్వ వైభవం సంతరించుకుంటుందని వెంకటేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వెంకటరమణ, సత్యానారాయణ, జైపాల్‌రెడ్డి, పాండు, బుచ్చిరాములు, హమీద్, బాబు, నందం, కుమార్, బూసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసి ఉపాధ్యాయులూ.. ఉద్యమానికి సిద్ధమవ్వండి

అమ్రాబాద్: ఆదివాసి ఉపాధ్యాయుల హక్కుల కోసం నిరంతరం పోరాటానికి సిద్ధంగా ఉండాలని ఆయా చెంచు ఉపాధ్యాయ సంఘాలకు ఆదివాసి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ భాస్కర్ పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని మన్ననూర్ ఐటీడీఏ కార్యాలయంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి ఉపాధ్యాయ సంఘం నాయకులు లింగయ్య, తిర్పతయ్య, లింగస్వామి, గోపాల్, పర్వతాలుతో పాటు తదితరులు ఉన్నారు.

నేడు జానపద కళాకారుల దినోత్సవం

అచ్చంపేట అర్బన్: నేడు జానపదకళాకారుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జానపద కళాకారుల సంఘం అధ్యక్షులు శ్రీశైలం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో జానపద దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి జిల్లాకలెక్టర్ రవీంద్ర భారతి డైరెక్టర్ మామిడి హరికృష్ణ, వంగ శ్రీనివాస్‌గౌడ్ జిల్లాలోని 20 మండలాల కళాకారులు పాల్గొనాలని ఆయన కోరారు.

నల్గొండకు నీళ్ళు......

కందనూల్‌కు కన్నీళ్ళా?

● నీటి తరలింపు ఆపాలి: అఖిల పక్షం ● తాగు, సాగునీటి కోసం ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా



ధర్నాలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

అచ్చంపేట: పాలమూర్-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం నుంచి డిండి ప్రాజెక్టు ద్వారా నల్గొండకు నీళ్ళు తరలించి నాగర్‌కర్నూల్ జిల్లాకు కన్నీళ్ళు మిగిలిస్తే చూస్తూ ఊరుకోమని, నీటి తరలింపును ఆపి నాగర్‌కర్నూల్ జిల్లా రైతులకు న్యాయం చేసేవరకు పోరాడుతామని అఖిల పక్ష నేత, కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయం ముందు నియోజకవర్గానికి తాగు, సాగు నీరు అందించాలని కోరుతూ అఖిల పక్షం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో కోయిల్ సాగర్, కేఎల్ఐ, నెట్టెంపాడు, భీమా తదితర ప్రాజెక్టులను పూర్తి చేసి ఉమ్మడి జిల్లా ప్రతి ఏకరాకు సాగునీరందించాల్సి ప్రభుత్వం ప్రాజెక్టును పూర్తి చేయకుండా పాలమూర్-రంగారెడ్డి ద్వారా డిండి పేరిట నల్గొండ జిల్లాకు నీటి తరలించి నాగర్‌కర్నూల్ జిల్లాకు అన్యాయం చేస్తే అఖిల పక్షం ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్దం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పిలుపు నిచ్చారు. బల్మూర్ మండలంలోని తుమ్మన్‌పేట వద్ద అచ్చంపేట మం డలంలోని చందాపూర్ వద్ద ప్రత్యేక లిఫ్టును ఏర్పాటు చేసి బల్మూర్ మండలంతో పాటు అమ్రాబాద్ మండలానికి సాగు, తాగునీరందించాలని కోరారు. నల్గొండ జిల్లాకు సాగునీరందించాలని ప్రభుత్వానికి ప్రేమ ఉంటే శ్రీశైలం కన్నా, నాగర్జున సాగర్‌లో అధిక జలాలు ఉంటాయని, దాని నుంచి తరలించాలని సూచించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డీఓ అమరేందర్‌కు అందజేశారు.

● గారడి మాటలతో మోసం చేయవద్దు : టీడీపీ

గత ప్రభుత్వాలు చేసిన అభివృద్ధిని తెలంగాణ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటూ అభివృద్ధి పేరిట గారడి మాటలతో కాలయాపన చేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు చత్రునాయక్, పంబలి బుచ్చయ్య, విష్ణుమూర్తి, శ్రీపతిరావు, గోపాల్, దేశ్యానాయక్, మల్లేష్, కొడూరి శేఖర్, కట్ట అనంతరెడ్డి, ఏఆర్ యాదవ్, పవన్‌కుమార్, నర్సింహారావు, కపిలవాయి శేఖర్, గాలి తిర్పతయ్య, తిర్పతయ్య, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే ప్రజావాణి: ఆర్డీఓ

అచ్చంపేట అర్బన్: సమస్యల పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆర్డీఓ అమరేందర్ అన్నారు. ఆయన సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పాండూనాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు. అన్ని శాఖలకు చెందిన అధికారులు పూర్తి స్థాయిలో పాల్గొనాలని, అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుధాకర్, ఎక్సైజ్ సీఐ శ్రావణ్ కుమార్, ఐసీడీఎస్ సీడీపీఓ దమయంతి, ఐకెపి ఏసీఎం విజయ, తదితరులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల, పదరలలో ఒకే ఒక్క దరఖాస్తు

ఉప్పునుంతల: ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి వినతులను స్వీకరించి సమస్యలను పరిష్కరించాలి. ప్రజావాణికి 6,7 మంది అధికారులు మాత్రమే హాజరు అవుతున్నారనే ఆరోపణలున్నాయి. మండలంలో 24 శాఖల అధికారులకు గాను కేవలం ఏడుగురు అధికారులు హాజరు కావడం పట్ల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రజావాణికి తాడూర్ గ్రామానికి చెందిన బాల్‌నారి ధరఖాస్తు ఇచ్చినట్లు తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మోహన్, ఈఓపీఆర్డీ గోపాల్, ఏపీఓ సుదర్శన్‌గౌడ్, సూపర్‌వైజర్‌లు విజయలక్ష్మీ, మాలన్‌బీ, పశువైద్య అధికారి నరేందర్ తదితరులు ఉన్నారు.

పదర: ప్రజావాణిలో ఒక ధరఖాస్తు వచ్చినట్లు తహసీల్దార్ జోసెఫ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మా సమస్యలు పట్టవా?

అచ్చంపేట: నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించని టీఆర్ఎస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని బీజేవైఎం రాష్ట్ర అదనపు కార్యదర్శి వేముల రాఘువేందర్ సోమవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. రాబోయే రోజులలు టీఆర్ఎస్‌కు గుణపాఠం తప్పదన్నారు.

వంకేశ్వరంలో ఎంఆర్ టీకా

పదర: మండల పరిధిలోని వంకేశ్వరం గ్రామంలో పదర పీహెచ్‌సీ సిబ్బంది ఆధ్వర్యంలో సోమవారం ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమం స్థానిక సబ్‌సెంటర్‌లో నిర్వహించారు. వ్యాక్సినేషన్ వేయించుకోని వారుంటే వేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఏ మల్లయ్య, నర్స్ బుజ్జమ్మ, ఆశలు జ్యోతి, రాములమ్మ, తదితరులు ఉన్నారు.

ఘనంగా గణనాథులకు పూజలు

అచ్చంపేట: గత నాలుగు రోజులుగా గణనాథులకు ఘనంగా పూజలు జరుగుతున్నాయి. అచ్చంపేట డివిజన్ పరిధిలో దాదాపు 500లకు పైగా వినాయక మండపాలను ఏర్పాటు చేయగా కొన్ని గ్రామాలలోని గణపయ్యలను నిమజ్జనానికి తరలిస్తుండగా ఈ నెల 30న అచ్చంపేట పట్టణంలో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఎమ్మెల్యే గువ్వల బాలరాజు వెంకటేశ్వర కాలనీలో గణపతిని దర్శించుకొని పూజలు చేశారు. అదేవిధంగా ఉప్పునుంతల మండల పరిధిలోని కాంసానిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వినయకుడికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

మండల కేంద్రంలోని తుమ్మల వాడలో ఏర్పాటు చేసిన వినాయక మంటపంలో ఎపీపీ, జడ్పీటీసీ చీర్ల మంజుల, మాకం పార్వతమ్మ గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట ఎంపీడీఓ వెంకటప్రసాద్, ఏపీఓ భాస్కర్, నాయకులు తిర్పతయ్య తదితరులు ఉన్నారు.

అన్నదానాలు.. నిమజ్జనం..

ఉప్పునుంతల: తాడూర్‌లో యూత్ ఆధ్వర్యంలో వినాయకుని దగ్గర శ్రీరామ యూత్ నిర్వాహకులు సైదులు గౌడ్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంజనమ్మ, నాయకులు చంద్రయ్య, శ్రీరామ యూత్ నిర్వాహకులు అశోక్, తదితరులు పాల్గొన్నారు.

పెనిమిళ్ళ గ్రామంలోని సాయినగర్ కాలనీలో ఏర్పాటు చేసిన గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉట్లు కొట్టే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గణనాథుని ఊరేగింపు కొనసాగించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వాహకులు చేకూరి నాగరాజు, శ్రీనివాస్‌గౌడ్, భూపాల్‌నాయక్, నందు తదితరులు పెద్ద ఎత్తున ఏర్పాట్లను చేశారు.

సినిమా గైడ్



శ్రీసత్యలక్ష్మి: అర్జున్ రెడ్డి

శ్రీసాయిరాం: జయ జానకి నాయక

గ్యాస్ సమాచారం

శ్రీ లక్ష్మీప్రసన్న గ్యాస్ ఏజెన్సీ
భారత్ గ్యాస్ అచ్చంపేట.
ఫోన్ : 9441783722

27వ తేదిన బుక్ చేసుకున్న వారికి 28న సిలిండర్లు పంపిణీ చేస్తారు.

ఇంటర్వ్యూ

ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

● నిరంజన్, గోరంట్ల సర్పంచ్



అచ్చంపేట అర్బన్: లింగోటం గ్రామ పంచాయతీని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని గ్రామాభివృద్ధికి కేటాయించిన నిధులను ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని గోరంట్ల సర్పంచ్ నిరంజన్ అన్నారు. ఆయన సోమవారం ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడారు.

గ్రామంలో మౌలిక వసతులు సరిగ్గా లేవనే ఆరోపణలున్నాయి?

గ్రామంలో ప్రజలకు తాగునీటికోసం ఎనిమిది సింగిల్ ఫేస్ మోటార్లు, మూడు పెద్దమోటార్‌లు ఉన్నాయి. మురుగు కాల్వలు, రోడ్లు శుభ్రం చేయిస్తున్నాం.

సీసీరోడ్లు, వీధి దీపాలు, విద్యుత్ సరఫరా పరిస్థితి ఎలా ఉంది ?

రూ.4 లక్షల నిధులతో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధుల ద్వారా సీసీరోడ్ల నిర్మాణం పనులు చేపట్టాం. తాగునీటికి ప్రజలు ఇబ్బందులు పడకుండా ట్యాంకర్లద్వారా నీటిని సరఫరా చేయిస్తున్నాం. 90 విద్యుత్ స్తంభాలకు 90 ఎల్ఈడీ బల్బులను అమర్చాం.

అంగన్ కేంద్రాలకు పౌష్టికాహారం అందుతుందా?

అంగన్‌వాడీ కేంద్రాలకు ఐసీడీఎస్ ద్వారా పౌష్టికాహారం సక్రమంగానే అందుతుంది. కేంద్రాల నిర్వాహకులు అంగన్‌వాడీ టీచర్లు సమయపాలన పాటించకుంటే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇస్తున్నాం. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే జిల్లా అధికారులకు తెలియజేస్తాం.

14వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు అయ్యాయా?

14వ ఆర్థిక సంఘం నిధులు రూ.3 లక్షలు నిధులు మంజూరు అయ్యాయి. వాటి ద్వారా సీసీ రోడ్లు బోరు మోటర్లు, సింగిల్ ఫేస్ మోటర్లకు మరమ్మతులు చేయించాం.

మిషన్ భగీరథ పనులు చేపడుతున్నారా?

గ్రామ పంచాయతీకి మిషన్‌భగీరథ పనుల్లో భాగంగా 60వేల లీటర్ల నీటి సామర్థ్యం ట్యాంక్ పనులు ప్రగతిలో ఉన్నాయి దానికి సంబంధించిన రూ.20 లక్షలు నిధులు మంజూరు అయ్యాయి.

దినఫలాలు



అదృష్టసంఖ్యలు : 2, 9



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సమావేశాలు, వేడుకల్లో ఆశాభంగం కలుగుతుంది. వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు ఆటంకాలు ఎదరయ్యే అవకాశం ఉంది. ఉన్నత విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలించకపోవచ్చు.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రియతముల ఆరోగ్యం కలవరపెడుతుంది. ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో ఆచితూచి వ్యవహరించాలి. ఆర్థిక లావాదేవీల్లో గత అనుభవం ఉపయోగపడుతుంది.



మిథునరాశి: (మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి వైఖరి ఆవేదన కలిగిస్తుంది. వేడుకలకు ఏర్పాట్లలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. బంధుమిత్రుల కారణంగా మనస్తాపానికి గురవుతారు. అనుబంధాలు విస్తరిస్తాయి.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఇంటర్వ్యూలలో నిరాశ ఎదురవుతుంది. వైద్యం, పరిశ్రమలు, హోటల్, రిటైల్ రంగాల వారికి ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. విందుల్లో ఖర్చులు అధికం.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ప్రియతముల కోసం ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడుల్లో ఆచితూచి వ్యవహరించాలి. విద్యార్థులకు అవసరమైన నిధులు అందడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగా వారు కీలక నిర్ణయాలు వాయిదా వేయడం మంచిది. కుటుంబ సభ్యుల వైఖరి గురించి ఆలోచిస్తారు.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. స్టేషనరీ, రవాణా, బోధన, రచనా రంగాల వారికి ఆటంకాలు ఎదురవుతాయి. వాగ్వివాదాలకు దూరంగా ఉండాలి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక సంస్థలతో పనులు పూర్తి కావడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. ఖర్చులు అంచనాలు మించే అవకాశం ఉంది. బృందకార్యక్రమాలకు అవసరమైన నిధులు సర్దుబాటు కావడంలో ఆలస్యం జరుగుతుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): కొత్త ప్రాజెక్టుల ప్రారంభానికి తగిన సమయం కాదు. వృత్తి, వ్యాపారాల్లో ప్రయోగాలను వాయిదా వేయండి. పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ఊహించని అవాంతరాలు ఎదురవుతాయి. ప్రయాణాలు, చర్చలు ఫలించకపోవచ్చు. దూరంలో ఉన్న వ్యక్తులకు సంబంధించిన సమాచారం కలవరపెడుతుంది.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సమావేశాలు, వేడుకలు, బృందకార్యక్రమాల కోసం ఖర్చులు అధికం. ఆర్థిక విషయాల్లో ఆచితూచి వ్యవహరించాలి. పూర్వ మిత్రులను గుర్తు చేసుకుంటారు. విలువైన వస్తువుల కొనుగోలు సమయంలో జాగ్రత్త అవసరం.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఉన్నత పదవుల విషయంలో నిరాశకు గురవుతాయి. పెద్దలు, పైఅధికారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సమావేశాల్లో ఈ గౌరవ, మర్యాదలకు భంగం కలిగే పరిణామాలు చోటుచేసుకుంటాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

పదిపై ప్రత్యేక ప్రణాళిక

- **వందశాతం ఫలితాల సాధనకు విద్యా శాఖ కసరత్తు**
- **ప్రతి టీచర్‌కు పదిమంది విద్యార్థుల దత్తత**
- **వెనుకబడ్డ విద్యార్థులపై ప్రత్యేకదృష్టి**



విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

మహబూబ్‌నగర్‌విద్యావిభాగం:పదోతరగతి పరీక్షలు సమీపిస్తున్నందున ఇప్పటినుంచే పక్కా ప్రణాళికలు సిద్ధం చేసి ఆ దిశగా అడుగులు వేయాలన్న కలెక్టర్ సూచన మేరకు మహబూబ్‌నగర్ జిల్లాలో విద్యాశాఖ పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఈ మేరకు జిల్లాలోని అన్ని మండలాలు, పట్టణాల్లో ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీ ఎస్‌ఓ, గురుకుల ప్రిన్సిపాల్స్‌తో విద్యార్థుల వివరాలు సేకరిస్తోంది. తరగతిలో వెనకబడ్డ విద్యార్థులకు ఆయా సబ్జెక్టుల వారిగా ఎలాంటి బోధన అందించాలన్న విషయంపై ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రత్యేక అధికారులు, ప్రిన్సిపాల్స్‌తో విద్యాశాఖ సమావేశం నిర్వహించి సూచనలు, సలహాలిచ్చింది. తరగతిలో వెనుకబడ్డ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి మంచి ఫలితాలు తీసుకొచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించింది. ఎప్పటికప్పుడు పాఠశాలల్లో పది విద్యార్థుల ప్రగతి నివేదికలను డీఈఓకు అందజేయాలని ఆదేశించింది. కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల మారిదిగా పది విద్యార్థులకు ప్రతి పదిరోజులకు ఐదు వారాంతపు పరీక్షలు నిర్వహించాలని పేర్కొంది. ఆ మేరకు పాఠశాలలో పది విద్యార్థులకు ఆగష్టు రెండవ వారం నుంచి జిల్లాలోని 70 శాతంపైగా పాఠశాలల్లో ఈ విధానాన్ని అమలు చేస్తున్నారు. ఈ వారాంతపు పరీక్షల్లో వచ్చిన ఫలితాల ఆధారంగా గ్రైడింగ్ ఇస్తున్నారు. వెనకబడ్డ విద్యార్థులపై సబ్జెక్టు ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టేలా ప్రధానోపాధ్యాయులు, స్పెషల్ ఆఫీసర్, ప్రిన్సిపాల్స్ దృష్టి సారించారు.

ప్రతి టీచర్‌కు పదిమంది విద్యార్థుల దత్తత

పదిలో 2017-18లో వందశాతం ఫలితాలు సాధించాలన్న లక్ష్యంతో విద్యాశాఖ అధికారి సూచన మేరకు ప్రభుత్వ పాఠశాలల్లో పదోతరగతి విద్యార్థులను గ్రూప్‌లుగా చేసి ప్రతి పదిమందిని ఓ ఉపాధ్యాయుడు దత్తత తీసుకుంటున్నారు. దీంతో వారు ఏ సబ్జెక్టులో వెనుక పడ్డారో అ సబ్జెక్టులో మెరుగాగ బోధన అందించి అర్థం అయ్యే రీతిలో వివరిస్తున్నారు. ప్రధానంగా గణితం, సైన్స్, ఆంగ్లం, తెలుగు సబ్జెక్టులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించారు.

వంద శాతం ఫలితాల సాధనే లక్ష్యం

కలెక్టర్ విద్యాశాఖపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మెరుగైన విద్యనందించి మంచి ఫలితాలు తీసుకురావాలన్న ఉద్దేశ్యంతో కలెక్టర్ ఎప్పటికప్పుడు ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారు. జిల్లాలోని కస్తూర్బా బాలికల విద్యాలయాలు, గురుకుల పాఠశాలల్లో కూడా మంచి ఫలితాలు తీసుకురావాలని విద్యాశాఖ అధికారికి సూచించిన విషయం తెలిసిందే. గత ఏడాదిలో కేజీబీవీలలో తక్కువ ఫలితాలు వచ్చిన ప్రత్యేక అధికారులపై వేటు వేసిన విషయం విదితమే. ఇద్దరు ఎస్‌ఓలను జిల్లా మారుమూల ప్రాంతంలోని కేజీబీవీకి బదిలి చేయగా, మరో కేజీబీవీలో పనిచేస్తున్న గణిత ఉపాధ్యాయురాలిని విధులనుంచి తప్పించారు. దీన్నిదృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయులు, వంద శాతం ఫలితాలే లక్ష్యంగా ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. విద్యాశాఖ అధికారి కూడ ఎప్పటికప్పుడు పది విద్యార్థులకు ఎలాంటి బోధన అందుతుందనే విషయాలపై ప్రత్యేక దృష్టి పెట్టారు.

ఇప్పటి నుంచే ప్రత్యేక దృష్టి

పది పరీక్షలలో వంద శాతం ఫలితాలు సాధించాలన్న లక్ష్యంతో ఇప్పటి నుంచే ప్రత్యేక దృష్టి సారించాం. పది విద్యార్థులకు వారాంతపు పరీక్షలు నిర్వహించాలని సూచించాం. తరగతిలో వెనుకబడ్డ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రధానోపాధ్యాయులకు సూచించాం. గణితం, సైన్స్, ఆంగ్లంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించాం.

- సోమిరెడ్డి, డీఈఓ

సాగునీటి సమస్యను పరిష్కరించాలి

- **మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నంద్యాల నరసింహారెడ్డి**



మాట్లాడుతున్న నంద్యాల నరసింహారెడ్డి

పాలమూరు :ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రవహిస్తున్న కృష్ణాజలాల నీటి పంపకంలో ఉమ్మడి పాలమూరు జిల్లాకే ప్రాధాన్యమివ్వాలని మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నంద్యాల నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మహబూబ్‌నగర్‌జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కళాభవన్ లో ఏర్పాటు చేసిన రాష్ట్ర సెమినార్‌కు ఆయన హాజరయ్యారు. భోజన విరామంలో విలేకరులతో మాట్లాడుతూ కృష్ణానది నీటిపంపకంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్రంతో చర్చించాలన్నారు. కర్ణాటక ప్రభుత్వం కృష్ణానదిపై అనేక ఆనకట్టలు కుడుతూనే ఉండటంతో తెలుగురాష్ట్రాలకు సాగునీరందటం లేదని ఆవేనద వ్యక్తం చేశారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం (పీఆర్‌ఎల్ఐ)రెండుగా విభజించి అమలు చేయాలన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా,కోయిల్‌సాగర్ ప్రాజెక్టులను తక్షణమే పూర్తి చేయాలన్నారు. నిర్వాసితులకు భూమికి భూమి, ఇంటికో ఉద్యోగం కల్పించిన తర్వాతనే ప్రాజెక్ట్ పనులు చేపడుతామని చెప్పిన కేసీఆర్ మాట నిలబెట్టుకోవాలన్నారు. భూసర్వే పేరుతో ప్రజలను మోసం చేసేందుకు ప్రభుత్వం కుట్రలు చేస్తోందన్నారు. ఖరీఫ్ అయిపోతున్నా రుణాలు, రుణమాఫీ, వాటి అమలు పనితీరుపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబరచలేదన్నారు. రైతు ఎకరానికి రూ.20వేల ఖర్చు పెడుతుంటే ప్రభుత్వం కేవలం రూ.4వేలు ఇస్తానని చెప్పటం హాస్యాస్పదంగా ఉందన్నారు. వ్యవసాయం చేయటం దండగ అన్న స్థితినుంచి పండగ స్థితికి మారుస్తామని చెప్పిన మాట ఏమైందని ప్రశ్నించారు. మోడి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్ డిమాండ్ చేశారు. స్వామినాథన్ కమిషన్ అమలు చేస్తానని చెప్పిన మాట ఏమైందని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం రైతులను దగాచేస్తోందన్నారు. ఎన్ డీఏ పాలనలో ఆత్మహత్యలు 40శాతం పెరిగాయన్నారు. 162సంఘాలతో సెప్టెంబర్ 16నుంచి దేశమంతా ప్రచారజాతా చేపడుతామని చెప్పారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని 26మండలాల్లో కరువు నెలకొందన్నారు. పంటల పరిహారం నేటికి ఇవ్వటంలేదన్నారు. పీఆర్‌ఎల్‌ఐ పథకం పేరుతో హైదరాబాద్‌కు నీళ్ల తరలించుకు పోయేందుకు కుట్రసాగుతోందన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు అంజిలయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసులో వ్యక్తికి జీవిత ఖైదు

- **రూ.3 వేల జరిమానా**

గద్వాలక్రైం : జోగుళాంబ గద్వాల జిల్లాలో హత్యాయత్నం కేసులో ముద్దాయికి 3వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి సోమవారం జీవిత ఖైదుతోపాటు రూ.3వేల జరిమానా విధించారు. 3వ అదనపు జిల్లాకోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొండాపురం షఫివుల్లా కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. జోగుళాంబ గద్వాల జిల్లాలోని మానవపాడ్ మండలం చెన్నిపాడు గ్రామానికి చెందిన మహ్మద్‌హుస్సేన్ తాగుడుకు బానిసై, డబ్బులకొరకు భార్య అల్లెమ్మను వేధించేవాడన్నారు. 28.03.2016 భార్యను డబ్బు కొరకు వేధిస్తుండగా పెద్దకొడుకు మౌలాలి తండ్రి బాధ పడలేక అతడికి మత్తు వదలాలని ఒక గదిలో బంధించాడు. కొద్దిసేపటి తర్వాత తను బాత్‌రూంకు వెళ్లాలని చెప్పడంతో చిన్న కొడుకు వచ్చి తండ్రి చెప్పేది నిజమని నమ్మి తలుపు తీయగా ఇంట్లో ఉన్న ఎరుకలి కొడవలితో ఒక్కసారిగా భార్యపై దాడిచేశాడు. తల్లిని కాపాడేందుకు వెళ్లిన పెద్ద కొడుకు మౌలాలి, కోడలు దౌలుబి, చిన్నకొడుకు చాంద్‌పాషలపై కూడా దాడిచేయడంతో తీవ్ర రక్తస్రావంతో వారు పోలీస్‌స్టేషన్ లో ఫిర్యాదు చేశారన్నారు. అప్పట్లో పోలీసులు అతడిపై 307, 324సెక్షన్ల కింద కేసు నమోదు చేశారని పేర్కొన్నారు. ఆ కేసులో 10 మంది సాక్షులను విచారించి సోమవారం గద్వాలలోని మూడవ అదనపు జిల్లా జడ్జి శ్రీనివాస్‌కుమార్ ముద్దాయి మహ్మద్‌హుస్సేన్ కు జీవిత ఖైదుతోపాటు రూ. మూడు వేల జరిమానా విధించినట్లు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొండాపురం షఫివుల్లా తెలిపారు.

కృష్ణా జలాల్లో పాలమూరుకు రావాల్సిన

ప్రతి చుక్కనీటినీ వినియోగిస్తాం

- **కేసులతో అభివృద్ధిని అడ్డుకోవద్దు**
- **దేశంలోనే నెంబర్‌వన్ రాష్ట్రంగా తెలంగాణ**
- **రైతుల సంక్షేమానికి పెట్టుబడి ప్రోత్సాహం, సమన్వయ సమితులు**
- **మహబూబ్‌నగర్ ఎంపీ జితేందర్‌రెడ్డి**

(మహబూబ్‌నగర్, ఆంధ్రజ్యోతి): కృష్ణాజలాల్లో పాలమూరు జిల్లాకు రావాల్సిన ప్రతి చుక్కనీటినీ వినియోగంలోకి తెస్తామని, కృష్ణానీటిలో పాలమూరుకు ఎక్కడా అన్యాయం జరగనీయబోమని టీఆర్‌ఎస్ పార్టీ లోక్‌సభాపక్ష నేత ఏపీ జితేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఆయన స్వగృహంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎంపీ మాట్లాడారు. రాజకీయాల కోసం ప్రతిపక్షాలు ప్రజలను రెచ్చగొట్టవద్దని, కోర్టుల్లో కేసులు వేసి అభివృద్ధిని అడ్డుకోవద్దన్నారు. అరవై ఏళ్ల పాలనలో మహబూబ్‌నగర్ జిల్లాకు ఏడు టీఎంసీల నీటిని మాత్రమే ఇచ్చారని, తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటయ్యాక మూడేళ్లలో దాన్ని 40టీఎంసీలకు పెంచిందని, భవిష్యత్ లో పాలమూరు జిల్లాకు 70టీఎంసీల నీటిని వినియోగంలోకి తెస్తామని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టు ఎవరిసొత్తు కాదని, పాలమూరు ఎత్తిపోతల పథకానికి శ్రీశైలం బ్యాక్‌వాటర్ నుంచే నీటిని తీసుకుంటున్నామని అన్నారు. నార్లాపూర్ నుంచి డిండికి నీటిని తీసుకెళ్లడంపై అనవసర రాద్ధాంతం చేస్తున్నారని, మహబూబ్‌నగర్‌కు రావాల్సిన నీటిని తేవడంలో ఎక్కడా అన్యాయం జరగనీయమని, పాలమూరులో ప్రతి ఎకరాకు సాగునీరందించే ప్రణాళికతో సీఎం కేసీఆర్ ముందుకు పోతున్నారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటైన మూడేళ్లలో దేశంలోనే నెంబర్‌వన్ రాష్ట్రంగా ఎదిగిందన్న విషయాన్ని కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ స్వయంగా ప్రకటించారని, 20.7శాతం ఆర్థికవృద్ధితో రాష్ట్రం అద్భుతంగా ముందుకు పోతోందన్నారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడం, పారిశ్రామికీకరణ, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం ముందుందని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని రీతిలో 75 సంక్షేమ పథకాలను అమలు చేయడం ద్వారా ప్రజలదరికీ టీఆర్‌ఎస్ ప్రభుత్వం చేరిందన్నారు. పాలమూరు జిల్లాకు గత పాలకుల హయాంలో 1లక్ష ఎకరాలకు మాత్రమే సాగునీరిస్తే, తెలంగాణ ప్రభుత్వం వచ్చాక గతేడాది 4.50లక్షల ఎకరాలకు నీరిచ్చామని, ఈ ఏడాది 7.50లక్షల ఎకరాలకు నీరిస్తున్నామని వెల్లడించారు. రైతులకు పెట్టుబడి భారం లేకుండా ఉండేందుకు ప్రతి ఎకరాకు ఒక్కో పంటకు రూ.4వేల చొప్పున ప్రోత్సాహకాలివ్వాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారని, ఈ పథకాన్ని అమలు చేసేందుకు గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో రైతు సమన్వయసమితులను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వచ్చే నెల 1వతేదీ నుంచి 9వతేదీ వరకు ఈ సమితిల ఏర్పాటు జరుగుతుందని వెల్లడించారు. రైతులకు మద్దతు ధర లేనప్పుడు ఆదుకునేందుకు రాష్ట్రస్థాయిలో ఏర్పాటయ్యే రైతు సమన్వయసమితికి రూ.500కోట్ల మూలనిధిని అందుబాటులో ఉంచాలని నిర్ణయించారని తెలిపారు. సీఎం కేసీఆర్ వేస్తున్న బాటల్లో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని జితేందర్‌రెడ్డి పేర్కొన్నారు. సమావేశంలో టీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాద్మి శివకుమార్, సీనియర్ నాయకుడు బెక్కెం జనార్ధన్ , ఉపాధి హామీ పథకం రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కోట్లకిషోర్‌రెడ్డి, ఇంతియాజ్ ఇసాక్, ఎన్ . సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కమిటీ ఏర్పాటు

పెద్దకొత్తపల్లి: విశ్వ బ్రాహ్మణ సంఘం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ కమిటీ నూతన అధ్యక్షుడు గురుబ్రహ్మాచారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యక్షులు నారాయణదాస్, యాదగిరి ఆచారి, ప్రధాన కార్యదర్శి జనార్ధన్ చారి, సహకార్యదర్శిగా నరేందర్‌చారి, కోశాధికారి కృష్ణమూర్తిచారి, సలహాదారులుగా రఘు, జనార్ధన్ చారి, బిచ్చయ్యచారి, రామచందర్‌చారి, పదిమందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

టీకాలతో వ్యాధులు దూరం

పెంట్లవెల్లి: రుబెల్లా టీకాతో విద్యార్థులకు వ్యాధులు దూరమవుతాయని మత్స్య శాఖ ఎ.డి. నాగులు, తహసీల్దార్ వెంకటరమణ అన్నారు. సోమవారం స్థానిక జడ్పీహైస్కూల్‌లో విద్యార్థులకు వైద్యాధికారులు రుబెల్లా టీ కాలు వేశారు. ఏవో నరేష్ పాల్గొన్నారు.

దుండగులను శిక్షించాలంటూ రాస్తారోకో



దుండగులను శిక్షించాలని కొల్లాపూర్‌లో రాస్తారోకో చేస్తున్న బీజేపీ, భజరంగదళ్, ఏబీవీపీ శ్రేణులు

కొల్లాపూర్: పట్టణంలోని ఓ ఆలయంలో పురాతన విగ్రహాలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ బీజేపీ, భజరంగదళ్, ఏబీవీపీ ఆధ్వర్యంలో కొల్లాపూర్‌లోని ఎన్టీఆర్ చౌరస్తాలో గంటకుపైగా రాస్తారోకో నిర్వహించారు. ఆలయంలో విగ్రహాలను ధ్వంసం చేసిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని ఆ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. రాస్తారోకో స్థలానికి సీఐ శ్రీనివాసరావు చేరుకొని విగ్రహాలను ధ్వంసం చేసినదుండగులు ఎంతటివారైనా గుర్తించి కఠినంగా శిక్షిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

'డబ్బులు తీసుకున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి'

పెద్దకొత్తపల్లి: పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో ఖుష్కి-భూమిని తడి భూమిగా చూపించి అధికంగా డబ్బులు పొందిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు జొన్నలబొగుడ గ్రామానికి చెందిన రైతులు బాలచంద్రయ్య, శివుడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దకొత్తపల్లి మండలం జొన్నలబొగుడ గ్రామ శివారులో సర్వే నెంబర్ 150లో బాలమశన్న, పి.లక్ష్మమ్మలకు ఖుష్కి భూమి ఉందని, దాన్ని తడి భూమిగా చిత్రీకరించి అధికంగా పరిహారం పొందారని ఆరోపించారు.

'ఎస్సీ కాలనీ అభివృద్ధికి టీఆర్ఎస్ పార్టీ కృషి'

కుడికిళ్ల(కొల్లాపూర్ రూరల్) : కుడికిళ్ల గ్రామంలోని కొత్త కాలనీ అభివృద్ధికి టీఆర్ఎస్ కృషిచేసిందని ఆ పార్టీ గ్రామ అధ్యక్షుడు రామచందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాలనీలో కరెంట్ సౌకర్యం కల్పించడంతోపాటు రూ.48లక్షలతో సీసీ రోడ్లను మంజూరు చేసిందని పేర్కొన్నారు. కాలనీ అభివృద్ధికి తమ పార్టీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

చెరువు తెగి వరి పంటకు నష్టం

పెంట్లవెల్లి: మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి లోకుల చెరువు తెగి 20 ఎకరాల్లో వరి పైరు నీట మునిగింది. లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి పండించిన పంట నీటి పాలైందని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం పంటలను పరిశీలించి నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు.

పెద్దకొత్తపల్లిలో ఘనంగా వినాయక నిమజ్జనం



పెద్దకొత్తపల్లిలో వినాయకుని ఊరేగింపుగా తీసుకెళ్తున్న భక్తులు

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయం దగ్గర కపిల్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాన్ని సోమవారం ఘనంగా నిమజ్జనం చేశారు. నాల్గు రోజులపాటు పూజలు నిర్వహించి సోమవారం అన్నదానంచేసి వినాయకుని విగ్రహాన్ని ట్రాక్టర్‌పై అలంకరించి భక్తి శ్రద్ధలతో ఊరేగింపు నిర్వహించారు. గ్రామ సమీపంలోని ఘనపురం చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో నాగరాజు, రవీందర్‌రెడ్డి, భాస్కర్, రఘుపతిరెడ్డి, అశోక్, కాశిరెడ్డి, సురేష్, టీ.కృష్ణ, పరమేశ్వర్, వినాయకరెడ్డి పాల్గొన్నారు.

ఉత్సవాల్లో నిబంధనలు పాటించాలి

పెంట్లవెల్లి: వినాయక చవితి ఉత్సవాల్లో నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సీఐ శ్రీనివాస్‌రావు అన్నారు. సోమవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం దగ్గర ఏర్పాటు చేసిన వినాయక చవితి కమిటీ సభ్యుల పర్మిషన్ పత్రాలను సీఐ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మైక్ రాత్రిళ్లు ఎక్కువసేపు పెట్టకూడదన్నారు. నిమజ్జనం రోజున ఎలాంటి అల్లరులకు తావు లేకుండా శాంతియుతంగా జరుపుకోవాలని పేర్కొన్నారు. వార్డు సభ్యులు ఎర్ర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నీళ్లు, నిర్వాసితుల కోసం అఖిల పక్షం ధర్నా

- రాష్ట్రంలో నిర్బంధ పాలన సాగుతోంది
- ముఖ్యమంత్రి కేసీఆర్ మాటకారి
- ప్రజాపోరాటానికి వెనుకాడం
- అఖిలపక్షం నేతల స్పష్టీకరణ



కొల్లాపూర్ ధర్నాలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జి బీరం హర్షవర్ధన్ రెడ్డి



డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న అఖిలపక్షం నాయకులు

కొల్లాపూర్: నీళ్లు, నిర్వాసితుల కోసం తెలంగాణ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు కొల్లాపూర్‌లో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ముందు అఖిల పక్ష పార్టీల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. టీడీపీ అధికార ప్రతినిధి పసుపుల నరసింహ అధ్యక్షతన జరిగిన ధర్నాలో కాంగ్రెస్, తెలుగుదేశం, సీపీఐ, సీపీఎం, బీఎస్పీ, లంబాడీ హక్కుల పోరాట సమితి నాయకులు పాల్గొన్నారు. ఈ ధర్నానుద్దేశించి అఖిల పక్ష పార్టీల నాయకులు మాట్లాడుతూ పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని రెండు భాగాలు విభజించాలని, పాలమూరు పథకంలో నార్లాపూర్ నుంచి డిండి పేరిట నీరు తరలించే యోచనను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి బీరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు డిజైన్లు మార్చి అవినీతికి పాల్పడ్డారని, ముడుపుల కోసమే ప్రాజెక్టులో రైతులకు నష్టం కల్గించే విధంగా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని పాలమూరు ప్రాజెక్టుతో ఎంజీఎల్ఐ ప్రాజెక్టు భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతోందని 2013 భూసేకరణ ప్రకారం రైతులకు న్యాయం చేయాలన్నారు. పాలమూరు-రంగారెడ్డి భూగర్భ పంప్‌హౌస్ నిర్మాణాన్ని ఆపేస్తే తాను కోర్టులో వేసిన కేసులను వెనక్కు తీసుకుంటానని పేర్కొన్నారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు పగిడాల శ్రీనివాసులు మాట్లాడుతూ కేసీఆర్ పాలన పోలీసుల నిర్బంధంలో కొనసాగుతోందన్నారు. పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి కోసం రూ.1000 కోట్లు కేటాయిస్తే 8లక్షల ఎకరాలకు నీరందుతుందని పేర్కొన్నారు. కేసీఆర్ చేపడుతున్న ప్రాజెక్టులకు ఎవ్వరు వ్యతిరేకం కాదని, ప్రాజెక్టుల్లో జరుగుతున్న అవినీతికి, రైతులకు జరుగుతున్న అన్యాయానికి తాము వ్యతిరేకమని పేర్కొన్నారు. టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సతీష్ మాదిగ మాట్లాడుతూ కేసీఆర్ మాటకారి అని, మాటలతో ప్రజలను మోసం చేస్తున్నారని, న్యాయం కోసం పోరాడిన వారిపై రౌడీ షీట్లు నమోదు చేస్తున్నారన్నారు. 2019లో తాము అధికారంలోకి వస్తాం కేసీఆర్‌ను జైలుకు పంపిస్తాం, మంత్రి జూపల్లిని జూకు పంపిస్తాం అని పేర్కొన్నారు. నిర్వాసితులకు భూమికి భూమి పరిహారంగా ఇవ్వాలని, 2013 భూసేకరణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎండి ఫయాజ్, సీపీఎం డివిజన్ కార్యదర్శి, డి.ఈశ్వర్, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు పసుపుల నరసింహలు మాట్లాడుతూ పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా కొల్లాపూర్ రైతులంతా నిర్వాసితులుగా మారుతున్నారని, ఉన్న భూమిని కోల్పోయి వలసలు వెళ్లే పరిస్థితి నెలకొందన్నారు. నిర్వాసితులందరికీ 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డీటీ ఎక్బాల్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రత్నా ప్రభాకర్‌రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, గాలి యాదవ్, రంగినేని జగదీశ్వరుడు, కాటం జంబులయ్య, సురేందర్‌సింగ్, టీడీపీ నాయకులు శేఖర్ శెట్టి, సత్యం, రామస్వామి, పుట్ట పాగ రాముడు, సీపీఎం నాయకులు అశోక్, దశరథం తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్‌కు కార్మికుల సమ్మె నోటీస్

కొల్లాపూర్ రూరల్: నగర పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులందరికీ పెండింగ్ వేతనాలతోపాటు, కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని, పీఎఫ్ డబ్బులను బ్యాంక్ ఖాతాలో జమ చేయాలనే డిమాండ్లతో సోమవారం సీఐటీయూ జిల్లా కార్యదర్శి డి.ఈశ్వర్ ఆధ్వర్యంలో నగర పంచాయతీ కార్మికులు సోమవారం కమిషనర్ రామలింగంకు సమ్మె నోటీస్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ 3నెలల నుంచి వేతనాలివ్వడం లేదన్నారు. పస్తులతో కార్మికులు పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని జీతం కూడా సమయానికి ఇవ్వకుంటే కార్మికుల కుటుంబాలు ఎలా గడుస్తాయని ఆయన ప్రశ్నించారు. కనీస వేతనం రూ.18వేలు ఇవ్వడంతోపాటు పీఎఫ్ డబ్బులను బ్యాంక్‌ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కార్మికులకు గుర్తింపు కార్డులు, సబ్బులు, నూనె, బట్టలు, చెప్పులు ఇవ్వాలన్నారు. కార్మికులకు వేతనాలను నెల నెలా ఇవ్వాలన్నారు. డిమాండ్స్‌ను నెరవేర్చకుంటే సమ్మెకు దిగడం ఖాయమని హెచ్చరించారు. కార్యక్రమంలో లక్ష్మి, సుజాత, పుల్లయ్య, కురుమయ్య, చెన్నమ్మ, వెంకటేష్, గోవిందమ్మ, లక్ష్మీదేవమ్మ, బాలస్వామి, చంద్రకళ, కన్నయ్య, బాలరాజు, విజయమ్మ, చిన్న వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు



కమిషనర్‌కు సమ్మె నోటీస్ ఇస్తున్న కార్మికులు

ప్రజా వాణికి మూడు దరఖాస్తులు

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా వాణిలో మూడు దరఖాస్తులు వచ్చినట్లు డీటీ బాలరాజు తెలిపారు. ఆ దరఖాస్తులు భూములకు సంబంధించినవన్నారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి వేణుగోపాల్, ఎంఈవో శ్రీనివాసులు, విజయమణెమ్మ, ఏఈవో శిరీష తదితరులు పాల్గొన్నారు.

కోడేరులో పది ఫిర్యాదులు

కోడేరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి పది ఫిర్యాదులు వచ్చినట్లు ఎంపీడీవో రాములు తెలిపారు. వచ్చిన ఫిర్యాదులను వారం రోజుల్లో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. మండల ప్రజలు సమస్యలుంటే ప్రజా వాణిలో పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏవో శ్రీరాం, ఏపీఎం పార్వతమ్మ, ఏపీవో లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



వెంకటేశ్వర: జయ జానకి నాయక
సత్యసాయి : అర్జున్‌రెడ్డి

కోడేరు మండల సమాచారం

తహసీల్దార్	: 9000101490
వ్వవసాయాధికారి:	7288894355
ఎంపీడీఓ:	8008901073
ట్రాన్స్‌కో ఏఈ:	9440813495
సీఐ:	9440795725
ఎస్ఐ:	9440900914

గ్యాస్ సమాచారం

భారత్ గ్యాస్: 08501- 275384

మార్కెట్ ధరలు

వేరుశెనగ	: 5000
కందులు	: 5050
వరి(1010రకం)	: 1450
మొక్కజొన్న	: 1410

నంద్యాలలో టీడీపీ గెలుపుపై సంబురాలు

తెలకపల్లి : ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాలలో జరిగిన ఉపఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేశారు. బాణసంచాలు పేల్చి, మిఠాయిలు పంచి సంబురాలు చేసుకున్నారు. మండల టీడీపీ నాయకులు ఆంజనేయులు మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో తెలంగాణలో టీడీపీ విజయకేతనం ఎగురవేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు శివ, శేఖర్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్



శ్రీరమణ:	అర్జునX రెడ్డి
రామకృష్ణ :	వివేకం
రవి :	జయ జానకి నాయక

గ్యాస్ ఏజెన్సీల ఫోన్ నంబర్లు

హెచ్‌పీ గ్యాస్	08540-226218
భారత్ గ్యాస్	08540-224446

సమస్యలపై సత్వరం స్పందించాలి: తహసీల్దార్

తాడూరు: ప్రజలనుంచి సమస్యలపై దరఖాస్తులు వచ్చినప్పుడు అధికారులు సత్వరమే స్పందించాలని తహసీల్దార్ చంద్రశేఖర్ సూచించారు. సోమవారం రోజు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజావాణిలో పాల్గొన్న వారు ప్రత్యేక అధి కారి సాయిసుమన్, ఎంపీడీఓ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, అబ్కారీ ఎస్సై కవిత, పీఆర్ ఏఈ ఉపేందర్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ రాఘవేందర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వాణిశ్రీ, మెడికల్ ఆఫీసర్ జంప్లానాయక్, ఏపీఎం ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

చేపల హక్కుదారులం మేమే: మత్స్యకారుల సంఘం

నాగర్‌కర్నూల్ రూరల్: నాగర్‌కర్నూల్ మండలంలోని గుడిపల్లి రిజర్వాయర్‌లో చేపలు పట్టడానికి నిజమైన హక్కుదారులం మేమేనని గ్రామ మత్స్యకారుల సంఘం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గుడిపల్లి గ్రామంలో ఉన్న రిజర్వాయర్‌లో చేపల పెంపకానికి, పట్టుకోవడానికి తాము రిజిస్ట్రేషన్ చేయించుకొని హక్కుదారులుగా ఉన్నామని సంఘం అధ్యక్షులు ఎర్ర చిన్నయ్య, బంగారయ్యలు పేర్కొన్నారు.

మా గ్రామాన్ని విలీనం చేయొద్దు..

నాగర్‌కర్నూల్ అర్బన్: మండల పరిధిలోని ఉయ్యాలవాడ గ్రామాన్ని నగర పంచాయతీలో విలీనం చేయడంతో గ్రామభివృద్ధి కుంటు పడుతుందని, ప్రజలు తీవ్రంగా నష్టపోతారని గ్రామ సర్పంచX మనోహరమ్మ, గ్రామ ప్రజలు ఉమ్మడిగా ప్రజావాణిలో డీఆర్వో మధుసూదనX నాయక్‌కు పిర్యాదు చేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు మల్లికార్జునX , నాగరాజు, శంకర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

కేజీబీవీ సిబ్బంది వేతనాలు పెంచాలి: యూటీఎఫ్

నాగర్‌కర్నూల్ టౌన్: కేజీబీవీలో అతితక్కువ వేనతంతో పని చేయుచున్న సిబ్బంది వేతనాలు పెంచాలని యూటీఎఫ్ జిల్లా అధ్య క్షుడు ఎం.శ్రీధర్‌శర్మ జిల్లా అధ్యక్షుడు ఎం.శ్రీధర్‌శర్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గాంధీ పార్కు వద్ద ధర్నా నిర్వహించిన అనంతరం డీఆర్వో మధుసూ దనX నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంగయ్య, ఉపాధ్యాక్షురాలు రమాదేవి, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

వర్క్‌షాప్‌ను సందర్శించిన డీఈఓ

నాగర్‌కర్నూల్ టౌన్: జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వర్క్‌షాప్ శిబిరాన్ని జిల్లా విద్యాధికారి జనార్ధనX రావు సోమవారం సందర్శించారు. శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించి ఉపాధ్యాయులకు తగు సూచనలు చేశారు. ఆయన వెంట ఉమ్మడి పరీక్షల విభాగం కార్యదర్శి రమేష్ ఉన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

నాగర్‌కర్నూల్ టౌన్: ఉద్యోగులకు, ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన కంట్రీబ్యూటరీ పెన్షనX స్కీ(సీపీఎస్) విధానాన్ని వెంటనే రద్దు చేయాలని బహుజన టీచర్స్ ఫెడరేషనX (బీటీఏ) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొంగరి జానయ్య, దేవరపాగ ప్రభాకర్‌లు సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అర్బనX రెసిడెన్సియల్ పాఠశాలల్లో బాలురకు ప్రవేశాలు

నాగర్‌కర్నూల్ టౌన్: ప్రస్తుత విద్యా సంవత్సరంలో నూతనంగా ఏర్పాటు చేసిన అర్బనX రెసిడెన్సియల్ పాఠశాలల్లో బాలురుకు ఉచితంగా ప్రశేశాలు కల్పిస్తున్నట్లు నాగర్‌కర్నూల్ మండల విద్యాధికారిని జయశ్రీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

కురువ, యాదవ సంఘం మండల కమిటీ ఎన్నిక

తెలకపల్లి : అఖిల భారత కురువ, యాదవ గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం తెలకపల్లి మండల నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు చెన్న నర్సింహ్ మాట్లాడారు. మండలంలో గొర్రెల పంపిణీ కేవలం తెలకపల్లి, కమ్మరెడ్డిపల్లి గ్రామాలకు మాత్రమే జరిగిందని, మిగతా గ్రామాల్లో పంపిణీ చేయాలన్నారు.

క్రీడలు ఎంతో అవసరం

తెలకపల్లి : విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు ఎంతో అవసరమని శారీరకంగా, మానసికంగా ఉల్లాసాన్నిస్తాయని ఎస్సై కనకయ్య, గ్రామసర్పంచ్ నిర్మలా లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి ఆటల పోటీల ఎంపికలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన పోటీలలో అండర్14, అండర్17 విభాగాలలో మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల నుండి 200 మంది విద్యార్థులు పాల్గొన్నారని పాఠశాల పీడీ వి.సీతారాం తెలిపారు. ఈ సెలక్షన్లలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్‌లో 80 మంది విద్యార్థులు ఎంపిక కావడం జరిగిందని వీరు ఈనెల 31న నాగర్‌కర్నూల్‌లో జరిగే తాలుకా స్థాయి టోర్నమెంట్‌లో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాంచంద్రయ్య, ఎంపీడీఓ కాళిందిని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, ఎస్‌జీఎఫ్ఐ కార్యదర్శి డీకే ప్రసాద్ గౌడ్, పీఈటీఏ.టీఎస్ తెలంగాణ అధ్యక్షులు యాదయ్య, ఎంఈఓ రాజశేఖర్‌రావు, పీఈటీలు శ్రీనివాస్, ఆంజనేయులు, బాలయ్య, సంధ్యారాణి, భాస్కర్‌తో పాటు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



నాగర్‌కర్నూల్ శ్రీనగర్‌కాలనీలో వినాయకయజ్ఞం చేస్తున్న భక్తులు

గణనాథుడికి ఘనంగా పూజలు

నాగర్‌కర్నూల్ అర్బన్: వినాయకచవితి పర్వదినంలో భాగంగా నేడు పట్టణంలోని వినాయక మండపాల దగ్గర అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గత మూడు రోజుల నుండి కొలువుదీరిన గణనాధులను తిలకించేందుకు భక్తులు మండపాలకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంత బజార్‌లోని సెలక్షనX సిండికేట్, విశ్వతేజ యూతX , క్రిష్టియనX కాలనీలోని భగతX సింగ్ యూతX , రాంనగర్ కాలనీలోని గజాఇన సిండికేట్ గణేష్‌లతో పాటు పట్టణంలోని కాలనీలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

తాడూరు: మండల పరిధిలోని యత్మాతాపూర్, సిర్సవాడ కాలనీ, గ్రామాల్లో గణనాధులను మూడో రోజు ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జనానికి తరలించారు. భజనలు, కోలాటాలు, బతుకమ్మలు వంటి కార్యక్రమాలతో కోలాహలాల మధ్య వినాయకుడిని నిమజ్జనానికి తరలించారు. ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



శ్రీయూతX ఆధ్వర్యంలో కొలువుదీరిన ఆర్ధనారీశ్వర గణనాథుడు.

'ఉప ఎన్నికల్లో అభివృద్ధికి పట్టం'

నాగర్‌కర్నూల్ రూరల్: నంద్యాల ఉపఎన్నికలో టీడీపీ ఘనవిజయం సాధించడం ప్రభుత్వ పాలనకు నిదర్శనమని నాగర్‌కర్నూల్ జిల్లా టీడీపీ సమన్వయకర్త మోపతయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి దేవని సతీష్ మాదిగ, మండల అధ్యక్షులు యాదగిరి, ఎండీ జాకీర్, సీతారాం నాయక్, నాగయ్య, రేవంత్ యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధ్రువీకరణ పత్రాల అమలుపై జేసీకి వినతి

నాగర్‌కర్నూల్ అర్బన్: ఏజెన్సీ ప్రాంతాలలో నివశిస్తున్న గిరిజనులకు ఏజెన్సీ ధ్రువీకరణ పత్రాలను అందజేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జేసీ సురేంద్రకరణ్‌కు సోమవారం వినతి అందజేశారు. కార్యక్రమంలో జయరాం నాయక్, శంకర్‌నాయక్, హన్మ, శివ తదితరులు పాల్గొన్నారు.

రిజర్వాయర్స్ నిర్మించండి : జేసీకి వినతి

నాగర్‌కర్నూల్ అర్బన్: కేఎల్ఐ ప్రాజెక్టు పరిధిలోని అచ్చంపేట, కల్వకుర్తి నియోజక వర్గాల పరిధిలో రిజర్వాయర్లు ఏర్పాటు చేయాలని సోమవారం జేసీ సురేందర్‌కరణ్‌కు సీపీఎం ఆధ్వర్యంలో వినతి పత్రం అంద జేశారు. కార్యక్రమంలో గీత, నవీనX , సత్యానారాయణ, నరేందర్‌రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

పూజారి కృష్ణమాచార్యులు మృతి

నాగర్‌కర్నూల్ టౌన్: నాగర్‌కర్నూల్ పట్టణంలోని రాం నగర్ కాలనీ శ్రీసీతారామస్వామి దేవాలయం ప్రధాన అర్చకులు కందాళ కృష్ణమాచార్యులు (82) సోమవారం తెల్లవారు జామున మృతి చెందారు. ఆలయ కమిటీ చైర్మెనX హకీం సుదర్శనX , సభ్యులు ఆకారపు విశ్వనాథం, పూజారి మనసాని వెంకటరమణ సంతాపాన్ని తెలిపారు.

ప్రజలంతా సురక్షితంగా ఉండాలి..

నాగర్‌కర్నూల్ క్రైం : ప్రజలంతా సురక్షితంగా ఉండాలని జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రతిష్టించిన సురక్ష గణపతికి ఎస్పీ కల్మేశ్వర్ సింగెనవర్ సోమవారం సాయంత్రం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులందరు క్షేమంగా ఉండి, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ ప్రవీణ్ కుమార్, సీఐ శ్రీనివాస్‌రెడ్డి, పోలీసుసిబ్బంది పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ ఏర్పాట్లలో డీఈఓ

నాగర్‌కర్నూల్ స్పోర్ట్స్: నాగర్‌కర్నూల్ జిల్లా కేద్రంలోని జిల్లా పరిషతX క్రీడా మైదానంలో నేటి నుండి ప్రారంభమయ్యే ఉమ్మడి జిల్లా అథ్లెటిక్స్ పోటీల ఏర్పాట్లను జిల్లా విద్యాధికారి జనార్ధనX రావు సోమవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ కార్యదర్శి ప్రసాద్‌గౌడ్, అథ్లెటిక్స్ అసోసియేషనX జిల్లా కార్యదర్శి స్వాములు, పీఈటీలు కృష్ణ, రవి పాల్గొన్నారు.

విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే..

కార్వంగ (తెలకపల్లి): విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దే గురుతుర బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందని అలాంటి ఉపాధ్యాయులను వి.సాయిలు ఆదర్శంగా నిలుస్తారని ఎంఈఓ రాజశేఖర్‌రావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని కార్వంగ ప్రాథమిక పాఠశాలలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈనెల 31న రిటైర్డ్ కాబోతున్న సందర్భంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వి.సాయిలును ఎంఈఓ, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వై.రామయ్య, విశ్రాంత ఎంఈఓ మోశన్న, రిటైర్డ్ ఉపాధ్యాయులు శంకరయ్యతో పాటు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ ఆకస్మిక తనిఖీ

నాగర్‌కర్నూల్ వైద్యవిభాగం: నాగర్‌కర్నూల్ పట్టణంలోని పీపీ యూనిట్‌ను సోమవారం నాడు డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ వెంకటదాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎంఆర్ వ్యాక్సిన్‌లో భాగంగా వివరాల సేకరణ కోసం ఆయన పీపీ యూనిట్‌ను సందర్శించి సంబంధిత సూపర్‌వైజర్లతో పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు వ్యాక్సిన్ తీసుకోవడానికి సహకరించని చిన్నారుల, పాఠశాల వివరాలు సేకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు మంగమ్మ, రమాదేవి, స్టాఫ్ నర్స్ సుహిత, ఏఎన్ఎమ్ అనురాధ, ఆశా కార్యకర్తలు జయశ్రీ, అమీనా, భాగ్యలక్ష్మి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు అవసరం: హెచX ఎం

బిజినేపల్లి: మానసిక ఉల్లాసానికి క్రీడలు అవసరమని హెచX ఎం సతీష్ అన్నారు. గంగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడా పోటీలను నిర్వహించారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్, సువర్ణ, ఇందుమతి, ప్రకాష్‌రావు, రామ్మోహన్ తదితరులున్నారు.

సామాజిక తెలంగాణ కోసం ఉద్యమిద్దాం: సీపీఎం

నాగర్‌కర్నూల్ టౌన్: విద్యుతX అమరవీరుల స్ఫూర్తితో సామాజిక తెలంగాణ కోసం ఉద్యమిద్దాం సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. జనాభాకు అనుగుణంగా బడ్జెట్ కెటాయింపులు జరగాలన్నా, అందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నా సామాజిక తెలంగాణ ద్వారానే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు ఆర్.శ్రీనివాస్, శంకర్, నవీనX , సత్యనారాయణ, నరేందర్, నర్సింహ్మా, శివ, కుర్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

తాడూరు: ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులకు ప్రభుత్వం చూపించినటువంటి మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు అందించాలని వంట ఏజెన్సీలను జిల్లా లేబర్ అధికారి, మండల ప్రత్యేకాధికారి సాయిసుమన్ ఆదేశించడం జరిగింది. సోమవారం రోజు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తహసీల్దార్ చంద్రశేఖర్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



జనరల్ ఆసుపత్రి

ఆరోగ్యం: స్థితి డీలా..

● ఇప్పటికీ వైద్యవిధాన పరిషత్ పరిధిలోనే కొనసాగింపు ● డీఎంఈ పరిధిలోకి రాని జనరల్ ఆసుపత్రి ● ఏడాది గడుస్తున్నా ఒక్కపైసా విడుదల కాని వైనం ● టెరిషరీ కేర్‌కు తగినట్లుగా లేని మందులు, సౌకర్యాలు ● పరిపాలన, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న జిల్లా ఆసుపత్రి

మహబూబ్‌నగర్(వైద్యవిభాగం): మెడికల్ కళాశాల రావడంతో జిల్లా ఆసుపత్రి జనరల్ ఆసుపత్రిగా మారిందని, వైద్యసేవకు ఆటంకం ఉండదని, మెరుగైన వైద్యం పేదలకు అందుతుందని భావించినా క్షేత్రస్థాయిలో అందుకనుగుణంగా పరిస్థితులు కనిపించడం లేదు. పేరుకు మాత్రం ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, సీనియర్ రెసిడెంట్లు పేరిట పెద్దపెద్ద డాక్టర్లు వచ్చేశారు. జనరల్ ఆసుపత్రిగా మారినా వాస్తవానికి ఇంకా వైద్య విధాన పరిషత్ లోనే కొనసాగుతోంది. ఉద్యోగుల విభజన, రికార్డుల అప్పగింతల కార్యక్రమం పూర్తయినా అధికారికంగా డీఎంఈ, వైద్యవిధాన పరిషత్ కమిషనర్‌ల నడుమ కొట్టుమిట్టాడుతోంది. దీంతో ఏడాది కావస్తున్నా ఒక్కపైసా కూడా జనరల్ ఆసుపత్రి పేరుమీద బడ్జెట్ విడుదల కాలేదు. వైద్యవిధాన పరిషత్ ద్వారా వస్తున్న నిధులతోనే నెట్టుకొస్తున్నారు. సెకండరీ కేర్‌గా ఉన్న ఆసుపత్రి టెరిషరీ కేర్‌గా మారినప్పటికీ అందుకు తగినట్లుగా మందులు, రోగులకు సౌకర్యాల్లేవు. ప్రస్తుతం జిల్లా ఆసుపత్రిలో రోగులకు సరైన వైద్యం అందించడం సాధ్యమయ్యే పరిస్థితి కనిపించడం లేదు. ఒకవైపు డీఎంఈ నుంచి నిధులు రాక, మరోవైపు వైద్యవిధాన పరిషత్ కమిషనర్ నుంచి కూడా సరిపడా బడ్జెట్ రాకపోవడంతో అయోమయ పరిస్థితి నెలకొంది. డీఎంఈ, కమిషనర్‌లు సమావేశమై విభజన ప్రక్రియను వేగవంతం చేస్తే తప్ప పరిస్థితి మెరుగుపడే అవకాశం లేదు.

జిల్లా ఆసుపత్రిగానే కొనసాగింపు..

భౌతికంగా జిల్లా ఆసుపత్రి జనరల్ ఆసుపత్రిగా మారింది. జిల్లా ఆసుపత్రిలో పనిచేసే కొంతమంది డాక్టర్లు, సిబ్బందిని ఆయా ప్రాంతాలకు పంపించారు. ప్రస్తుతం పారామెడికల్ సిబ్బంది మాత్రమే పనిచేస్తోంది. రికార్డులు, రిజిస్టర్లు, విభాగాలు, వార్డులు అన్నింటిలో మార్పులు చేశారు. జిల్లా ఆసుపత్రి పేరుకూడా చెరిపేసి జనరల్ ఆసుపత్రి అని రాయించారు. ఇంతవరకు బాగానే ఉన్నా అధికారికంగా ఇంకా వైద్యవిధాన పరిషత్ పరిధిలోనే ఆసుపత్రి కొనసాగుతోంది. డీఎంఈ పరిధిలోకి ఇంకా రాలేదు. జిల్లా ఆసుపత్రిలో ఉన్న 250 పడకలకు సంబంధించిన వసతులు, సౌకర్యాలు మాత్రమే ఉన్నాయి. జనరల్ ఆసుపత్రికి కావలసిన ఒక్కటి కూడా అమలు కావడం లేదు. వాస్తవానికి విభజన ప్రక్రియ అంతా పూర్తిచేసి ఫైల్‌ను సిద్ధంగా ఉంచినా డీఎంఈ, వైద్యవిధాన పరిషత్ కమిషనర్లు సంతకాలు చేసుకొని అప్పగింతలు చేసుకోవాలి. కాని రాష్ట్రస్థాయి అధికారుల నిర్లక్ష్యం కారణంగా జనరల్ ఆసుపత్రిలో ఆర్థిక, పరిపాలన ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.

పైసా కూడా విడుదల కాని వైనం

జనరల్ ఆసుపత్రిగా మారిన తర్వాత బడ్జెట్ వ్యవహారంలో పూర్తిగా మార్పులు జరుగుతాయి. జిల్లా ఆసుపత్రి సెకండరీ కేర్‌గా ఉండడంతో అందుకు కావలసిన నిధులు మాత్రమే వస్తాయి. ప్రస్తుతం జనరల్ ఆసుపత్రి టెరిషరీ కేర్‌గా మారడంతో నిధులు కూడా రెట్టింపవుతాయి. గతంలో జిల్లా ఆసుపత్రికి ఏడాదికి అన్నింటికి కలిపి దాదాపు రూ. 4 నుంచి రూ. 6 కోట్ల వరకు బడ్జెట్ అవుతుండేది. కాని జనరల్ ఆసుపత్రి కావడంతో అంతకు రెండింతలు పెరిగి దాదాపు రూ. 12 నుంచి రూ. 14 కోట్ల వరకు ఖర్చు అవుతుంది. అయితే జనరల్ ఆసుపత్రిగా మారి ఏడాది కావస్తున్నా ఒక్కపైసా కూడా జనరల్ ఆసుపత్రి పేరుమీద విడుదల కాలేదు. వైద్యవిధాన పరిషత్ ద్వారానే మందులు, ఇతర పరికరాలు వస్తున్నాయి. హెచ్‌డీఎస్‌లో ఉన్న కొంత డబ్బుతోనే నిర్వహణ ఖర్చు లు చూసుకుంటున్నారు. వాస్తవానికి జనరల్ ఆసుపత్రిగా మారడంతో రోగుల సంఖ్య కూడా విపరీతంగా పెరిగింది. అందుకు తగినట్లుగా బడ్జెట్ కూడా ఉంటేనే సరైన వైద్యసేవలందించేందుకు అవకాశం ఉంటుంది. ఇప్పటికీ విభజన ప్రక్రియ పూర్తికాకపోవడంతో ఆర్థిక పరమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

టెరిషరీ కేర్‌కు తగినట్లుగా లేని మందులు, సౌకర్యాలు

గతంలో జిల్లా ఆసుపత్రి సెకండరీ కేర్‌గా ఉండడంతో ప్రతిరోజు 600 నుంచి 700 వరకు ఓపీ రోగులు వస్తుండేవారు. అందుకు తగినట్లుగానే ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులు, విడుదలవుతుండేది. ప్రస్తుతం జిల్లా ఆసుపత్రి జనరల్ ఆసుపత్రి టెరిషరీ కేర్‌గా మారడంతో రోగుల సంఖ్య కూడా విపరీతంగా పెరిగింది. ప్రతి రోజు 800 నుంచి 1000 మంది వరకు వస్తున్నారు. ఇన్ పేషెంట్లు కూడా దాదాపు 400 వరకు ఉంటున్నారు. వచ్చే రోగులకు పూర్తిస్థాయిలో వైద్యం అందించడంతో పాటు అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలి. అన్ని సౌకర్యాలు కూడా కల్పించాలి. కాని టెరిషరీ కేర్‌కు తగిన విధంగా మందుల్లేవు. సౌకర్యాలు కూడా అంతంతే. ప్రధానంగా 118మంది డాక్టర్లు, వైద్యసిబ్బంది ఖాళీలున్నాయి. వాటిలో 54 పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ వేశారు. మిగతా విభాగాలన్నీ డాక్టర్లు, వైద్య సిబ్బంది లేక ఖాళీగా ఉన్నాయి. మందుల పరిస్థితీ అలాగే ఉంది. సాధారణ మందులు మాత్రమే దొరుకుతున్నాయి. సెకియాట్రిక్, డెర్మటాలజీ, ఆర్థో, ఈఎన్ టీ, ఆప్తాల్మిక్, ఇతర స్పెషాలిటీకి సంబందించిన మందుల్లేవు. వాటిని రోగులు బయట కొనాల్సివస్తోంది. అదేవిధంగా సిటి స్కాన్ , ఎక్స్‌రే, అల్ట్రాసౌండ్ స్కానింగ్ సేవలు కొంతవరకు మాత్రమే అందుతు న్నాయి. ఎంఆర్ఐ సేవల ఊసే లేదు. ఆపరేషన్ థియేటర్ కూడా చిన్నదిగా ఉండడంతోపాటు కొన్నేళ్ల క్రితం నాటి పరికరాలు ఉన్నాయి.

ఆర్థిక, పరిపాలన ఇబ్బందులతో సతమతం

జనరల్ ఆసుపత్రి బదిలీ ప్రక్రియ పెండింగ్‌లో ఉండడంతో ఆర్థిక, పరిపాలన ఇబ్బందులతో సతమతమవుతున్నారు. ముఖ్యంగా ఆసుపత్రి నిర్వహణ భారంగా మారింది. హెచ్ డీఎస్‌లో నిధుల కొరత ఉంది. అందులో నుంచే కొంతమంది సిబ్బందికి వేతనాలు ఇస్తున్నారు. అంతేకాకుండా అత్యవసర మందులు కూడా కొనుగోలు చేస్తున్నారు. దీంతో హెచ్ డీఎస్ నిధులు కూడా ఖాళీ అయ్యాయి. ఐసీయూ, ఎస్ఎన్ సీయూ, ఇతర అత్యవసర విభాగాలకు కావలసిన మందులు, సర్జికల్ సామగ్రి కొనుగోలుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వైద్యవిధాన పరిషత్ పరిదిలోనే ఆసుపత్రి ఉండడంతో అందుకు తగినట్లుగానే సెంట్రల్ డ్రగ్ స్టోర్ నుంచి మందులు సరఫరా అవుతున్నాయి అయితే ఆ కోటా కూడా పూర్తయింది. ప్రస్తుతం మందులు కొనిచ్చే పరిస్థితి కూడా లేదు. ఏం చేయాలో ఆసుపత్రి అధికారులకు దిక్కుతోచడంలేదు. అదేవిధంగా పరిపాలన ఇబ్బందులు కూడా ఎదురవుతున్నాయి. ఆసుపత్రి విభజన జరిగితేనే కొన్ని పోస్టులు భర్తీ చేసే అవకాశం ఉంది. జనరల్ ఆసుపత్రికి సంబంధించి ఏడాదికి రూ. 14.52 కోట్లు అవసరం అవుతుందని ప్రతిపాదనలు కూడా పంపారు. మొత్తంగా విభజన ప్రక్రియ పూర్తయితేనే ఆసుపత్రి అభివృద్ధి జరిగే అవకాశం ఉంది.

పత్తి రైతులకు గుర్తింపు కార్డులు

● పెరిగిన విస్తీర్ణంతో కేంద్రం నిర్ణయం ● జోగుళాంబ గద్వాల జిల్లాలో 93,717 ఎకరాల్లో సాగు ● దిగుబడి అంచనా 14.05లక్షల క్వింటాళ్ళు ● పెరిగిన మద్దతు ధర క్వింటాల్‌కు రూ. 4,320 ● గత ఏడాది కన్నా పెరిగిన సాగు విస్తీర్ణం ● తగ్గిన మిరప, కంది సాగు

గద్వాల: ఈ ఖరీఫ్‌లో దేశవ్యాప్తంగా రైతాంగం పత్తిని సాధారణ విస్తీర్ణం కన్నా రెండురెట్లు ఎక్కువగా సాగు చేశారని కేంద్రానికి నివేదికలు అందాయి. దీంతో అప్రమత్తమైన కేంద్రం గత ఏడాది మిరపను సాగు చేసిన రైతులకు ఎదురైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఇప్పటినుంచే పత్తి దిగుబడులపై ఓ అంచనాకు వచ్చింది, పత్తిని సాగు చేస్తున్న రైతుల వివరాలను తెలుసుకునేందుకుగాను వారికి ప్రత్యేకంగా గుర్తింపు కార్డులు ఇవ్వాలని నిర్ణయించినట్లు సమాచారం. పత్తి పండించిన అసలు రైతులు ఎవరో, దళారులు ఎవరో తెలుసునేందుకు కసరత్తు చేస్తోంది. ఈ క్రమంలో అన్ని రాష్ట్రాలకు కేంద్రం నుంచి ఆదేశాలు అందాయి. కేంద్రం ఆదేశాలు అందుకున్న రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్ యార్డుల ద్వారా పత్తి రైతులకు గుర్తింపు కార్డులు మంజూరు చేసేందుకు కార్యచరణను రూపొదించుకోవాలని ఆయా జిల్లాల మార్కెటింగ్ అధికారులకు సూచించింది. ఈ కార్డుల్లో పొందుపరిచిన సమాచారం ప్రకారం రైతులు తాము పండించిన పత్తి దిగుబడులను మార్కెట్‌కు తీసుకుని రావాల్సి ఉంటుంది. ఇప్పటికే వ్యవసాయ శాఖ అధికారుల వద్ద ఏయే గ్రామాల్లో ఏయే రైతులు పత్తిని సాగు చేశారు, ఎంత విస్తీర్ణంలో సాగు చేశారన్న పూర్తి సమాచారం అందుబాటులో ఉంది. దిగుబడి అంచనా వివరాలు కూడా అందుబాటులో ఉంటాయి కాబట్టి, మధ్య దళారులు రైతుల అవతారం ఎత్తి పత్తిని మార్కెట్లోకి తీసుకొచ్చే అవకాశాలకు చెక్ పెట్టడానికి ఈ గుర్తింపు కార్డులు పనికి వస్తాయి. ఇటీవల జరిగిన రైతు సమగ్ర సర్వే ప్రకారం రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు గాను ముందస్తు సమాచారం ఇవ్వాలని కోరింది. ఏ జిల్లాలో ఎంతమంది పత్తి రైతులున్నారు, ఎంత మేరకు సాగు చేస్తున్నారు, సాగు విస్తీర్ణం ఎంత, మార్కెట్‌కు తెచ్చే పంట ఎంత ఉంటుంది, అన్న వివరాలను జిల్లా వ్యవసాయ, మార్కెటింగ్ శాఖలు సేకరించే పనిలో ఉన్నాయి. జోగుళాంబ గద్వాల జిల్లాలో 93,717 ఎకరాల్లో పత్తిని సాగు చేశారని అధికారులు లెక్కలు వేశారు. ఎకరాకు 15 క్వింటాళ్ళ దిగుబడి వస్తుందని అంచనా వేసిన అధికారులు 14.05 లక్షల క్వింటాళ్ళు దిగుబడి వస్తుందని లెక్కలు వేశారు. సమగ్ర సర్వే ప్రకారం జిల్లాలో 1,58,954 మంది రైతులుండగా, ఇందులో సుమారు లక్ష మంది రైతులు పత్తిని సాగు చేసి ఉంటారని అంచనా వేస్తున్నారు.


పత్తి పంట

పత్తి పంట ఎందుకు..?

అంతర్జాతీయ మార్కెట్‌లో పత్తి ఎగుమతులకు అనుకూలమైన పరిస్థితులు లేవని, ఈ కారణంగా రైతులు పత్తి సాగును తగ్గించాలని గత ఏడాది గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. మన వ్యసాయం-మన తెలంగాణ కార్యక్రమంలో ప్రధానంగా పత్తి సాగు గురించే ఎక్కువగా ప్రచారం చేశారు. ఓ పక్క ప్రభుత్వం ప్రచారం మరో పక్క వ్యవసాయ అధికారుల సూచనలతో రైతులు పత్తికి బదులుగా కందులు, మిరప, ఇతర పంటలను సాగు చేశారు. దిగుబడి బాగానే వచ్చింది. అయితే మార్కెట్లో ధరలు పడిపోవడంతో రైతులు భారీగా మూల్యంచెల్లించుకోవాల్సి వచ్చింది. ఇది నాణేనికి ఓ వైపు మాత్రమే... మరో వైపు... తాను ఒ కటి తలిస్తే దైవం మరోటి తలిచినట్లుగా తయారైంది పరిస్థితి, గత ఏడాది ఏ పంటనైతే సాగు చేయవద్దని ప్రభుత్వం కాళ్ళకు బలపాలు కట్టుకుని ప్రచారం చేసిందో అదే పంటకు రికార్డు స్థాయిలో ధరలు లభించాయి. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు సైతం పంట ఉత్పత్తులు రాలేనంతగా ధరలు లభించడంతో రైతుల మోముల్లో ఆనందం తాండవించింది, ప్రభుత్వం మాటలు నమ్మి పత్తికి బదులుగా మిరప, కంది సాగు చేసిన రైతులకు కన్నీళ్ళే మిగిలాయి. రికార్డు స్థాయిలో దిగుబడి వచ్చినా ధరలు కూడా అదే స్థాయిలో పతనం కావడంతో రైతులు పంట పెట్టుబడులుకూడా దక్కించుకోలేక పాయారు. ఈ అనుభవాన్ని దృష్టిలో ఉంచుకున్న రైతులు ఈ సీజన్‌లో పత్తిని సాగుచేసేందుకు మొగ్గు చూపారు. గత ఏడాది పత్తి క్వింటాల్ ధర రూ. 4160 ఉండగా ఈ ఏడాది రూ.160లు పెరిగి రూ. 4320లకు చేరింది. బహిరంగ మార్కెట్లో క్వింటాల్ పత్తి ధర రూ. 7వేల వరకు చేరింది, గద్వాల మార్కెట్‌లో అత్యధిక ధర క్వింటాల్‌కు రూ. 6300 వరకు దక్కింది. ఈ కారణంగానే రైతులు పత్తిని సాగు చేసేందుకు మొగ్గుచూపుతున్నారు. అయితే వాతావరణంలో వస్తున్న మార్పుల వల్ల పత్తి పంటకు గులాబి రంగు పురుగు సోకడంతో దిగుబడి తగ్గ వచ్చని రైతులు అంచనా వేస్తుండగా, వ్యవసాయ శాఖ మాత్రం వాతావరణంలో మార్పుల వల్ల ఇలా అవుతోందని, దిగుబడి సమయానికి అంతా సర్దుకుంటుందని అభిప్రాయపడుతోంది.

ప్రాచీన భాష తెలుగు..



భాషల్లోకెల్లా ప్రాచీనమైనది తెలుగు భాష. దేశంలో ఎక్కువ మంది మాట్లాడే ది తెలుగే. ఈ భాష గ్రంథాలు ప్రపంచ దేశా ల్లో ఉన్నాయి. రామాయణం, మహాభార ధంలాంటివి తెలుగుభాష తియ్యదనాన్ని పద్యరూపం, గేయరూపంలో, రాగయుక్తం గా చేప్పడానికి అనువైనది. ప్రాశ్యాత్య వ్యామోహంలో పడి తెలుగు భాషను చిన్న చూపు చూడటం దురదృష్టకరం.

- ఈర్లదిన్నె రంగారెడ్డి, రిటైర్డు తెలుగు అధ్యాపకుడు, పెబ్బేరు

మాతృభాషను కాపాడుకోవాలి..



మన మాతృభాషను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పాఠశాల విద్య,కార్యాలయ సంబంధిత పనులన్నీ తెలుగులోనే జరగాలి. తెలుగు మాధ్యమ విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించాలి. తెలుగు భాషా, మాతృ భాషా దినోత్సవాల సందర్భంగా తెలుగు భాషా సంబంధిత పోటీలను నిర్వహించి విద్యార్థులకు బహుమతులను ప్రకటించాలి. తల్లిపాల వంటి తెలుగు భాషను రక్షించుకోవడం మనచేతిలోనే ఉంది.

- డాక్టర్ భైరోజు శ్యాంసుందర్, తెలుగు పండితుడు, గోవర్ధనగిరి

తెలుగుభాషనే ఉపయోగించాలి..



రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన వ్యవహారాల్లో తెలుగు భాషనే విధిగా ఉపయోగించాలి. తెలుగు భాష దినోత్సవం జరుపుకోవడం రెండు రాష్ట్రాల తెలుగు ప్రజలకు శుభపరిణామం. ఒక్క రోజే దినోత్స వాన్ని జరుపుకొని మర్చిపోవడం పరిపాటిగా వస్తుంది. కిందిస్థాయి నుంచి పాలనా వ్యవహా రాల్లో తెలుగు భాషను ఉపయోగించి తెలుగులోనే దరఖాస్తులు తీసుకునేలా చూడాలి. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలతో పాటు అంగన్‌వాడీ సెంటర్‌లలో ప్రత్యేక బుక్కులను అందజేసి తెలుగు భాష వ్యాప్తికి కృషి చేయాలి.

- డాక్టర్ ఎం. రాములు, రచయిత, చరిత్ర పరిశోధకుడు, ఆత్మకూర్



దేశ భాషలందు తెలుగు లెస్స



తెలుగు భాష తియ్యదనం.. తెలుగు భాష కమ్మదనం.. తెలుసుకున్న వారికి తెలుగే ఒక మూలధనం.. ఇది ఓ సినీ రచయిత తెలుగు భాష ప్రాధాన్యం గురించి వివరిస్తూ రాసిన పాట. అలాగే దేశ భాషలందు తెలుగు లెస్స, తేనెలొలుకు భాష తెలుగు భాష అంటూ ఎందరో కవులు తెలుగు భాష ప్రత్యేకతను చాటారు. ప్రజల భాషకు పట్టంకట్టిన మహనీయుడు గిడుగు రామ్మూర్తి. ఈయన జన్మది నాన్ని తెలుగుభాషా దినోత్సవంగా ప్రభుత్వం గుర్తించింది. ప్రతి ఏడాది తెలుగుభాషా దినోత్సవాన్ని జరుపుకుంటాం కానీ దాని అభివృద్ధికి ఎంతమంది కృషి చేస్తున్నారంటే వేళ్ల మీద చెప్పవచ్చు. అంతెందుకు భాషాభివృద్ధికి అన్ని చర్యలు తీసుకోవాల్సిన పాలకులు సైతం పెడచెవిన పెడుతున్నారు. ప్రభుత్వ కార్యాలా యాలు, ఇతర కార్యక్రమాల్లో దస్త్రాలు, దరఖాస్తులను ఆంగ్లంలో ముద్రిస్తున్నారు. పక్కరాష్ట్రం తమిళనాడులో తమిళం భాషకు ఇచ్చిన ప్రాధాన్యం తెలుగు రాష్ట్రాల్లో పాలకులు ఇవ్వకపోవడం శోచనీయం. తప్పనిసరిగా భాషాభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ప్రతత్యేక కథనం..

తెలుగు భాషకు ప్రాధాన్యం ఇవ్వాలి



ప్రభుత్వ కార్యాలయం ద్వారా వచ్చే ఉత్తర్వులన్నీ తెలుగులోనే ఉండాలి. ప్రాథమిక స్థాయిలోనే తెలుగు భాషను తప్పనిసరి చేయాలి. ప్రభుత్వం తెలుగు భాషకు ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చి తమిళనాడు తరహాలో అన్ని వన రులు కల్పించాలి. ఉద్యోగాల ఎంపికలో.. మరే ఇతర విభాగాల్లో అయినా తెలుగు ఉన్న వారికే ప్రాధాన్యతనివ్వాలి. తెలుగు భాష సంఘం ప్రభుత్వ కార్యాలయాల్లో జరిగే సమావేశాల్లో తెలుగులోనే విషయాలను తెలియజెప్పేలా చర్యలు తీసుకోవాలి.

- టి.మద్దిలేటి, పెద్దకొత్తపల్లి తెలుగు అధ్యాపకుడు

ప్రత్యేక తరగతులు నిర్వహించాలి



చైనా, జపాన్ తరహాలో తెలుగు భాషలో మనం సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేసుకోవాలి. ప్రాథమిక స్థాయిలోనే తెలుగును తప్ప నిసరి చేయాలి. ఆంగ్లభాష బోధించినప్పటికీ తెలుగు రాయడం, చదవడం కోసం విద్యాలయాల్లో ప్రత్యేక తరగతు లను నిర్వహించి ప్రోత్సహించాలి. భాషాభిమానం అందరిలో కలిగేలా తెలుగు భాషను అభివృద్ధి చేసి అన్ని వేదికల్లో తెలుగు వారు తెలుగు మాట్లాడేలా ఉత్తర్వులు ఇవ్వాలి.

- మల్లికార్జున్, సహ ఆచార్యుడు

మాండలికాలను అభివృద్ధి పరిస్తే బాషాభివృద్ధి..



తెలుగుభాషలో పదుల సంఖ్యలో ఉన్న మాండలికాలను తగిన రీతిలో అభివృద్ధి పర చినపుడే భాషాభివృద్ధి సాధ్యం. వ్యవహారిక భాషకు పట్టం కట్టిన మహనీ యుడు గిడుగు రామ మూర్తి. ఈయన జన్మ దినం సందర్భంగా జరుపుకునే తెలుగు భాషా దినోత్సవానికి సార్థకత కల్పించాలి. భాష పై పట్టు లభించాలంటే ప్రాథమిక స్థాయిలో సాగే విద్యాబోధనలో తెలుగులోనే సాగాలి.

- అంబటి భానుప్రకాష్, తెలుగు ఉపాధ్యాయుడు, గద్వాల



విద్యాభ్యాసం విధిగా తెలుగులోనే సాగాలి



ఆంగ్లభాషపై ఉన్న మమకారంతో మాతృభాష నిరాదరణకు గురికాకుండా ప్రాథమిక విద్యను పూర్తిగా తెలుగులోనే సాగించాలి. శతకాలు, పద్యాలు కనుమరుగు కాకుండా చూడాలి. పద్యాలు వల్లెవేయడం వల్ల విద్యార్థుల్లో భాషపై ఆసక్తి పెరగడమే కాక భాషాభివృద్ధికి దోహదం చే స్తుంది. విద్యార్థుల్లో ఉచ్ఛారణ, లేఖన దోషాలు లేకుండా ఉపాధ్యాయులు జాగ్రత్తలు తీసుకున్నప్పుడే భాషకు ఉన్న మాదుర్యం విద్యార్థులకు వంటపడుతుంది.

- హరినాగభూషణం, తెలుగు ఉపన్యాసకుడు, గద్వాల


పాలన మాతృభాషలో సాగితేనే..



ప్రజల భాషకే పట్టంకట్టిన మహనీయుడు గిడుగు రామ్మూర్తి. ఈయన జన్మదినం సందర్భంగా జరుపుకునే భాషాభివృద్ధి పాలన మాతృభాషలో సాగితేనే సాధ్యపడుతుంది. అభివృద్ధి చెందిన చైనా, జపాన్ వంటి దేశాలు పరిపాలన తమ భాషలో సాగిస్తుండగా మన తెలుగురాష్ట్రాల్లో మాత్రం పాలనలో పూర్తి స్థాయిలో తెలుగు అమలుకాకపోవడం భాషాభివృద్ధికి ఆటంకంగా మారింది. పరభాషపై వ్యామోహం పెంచుకోకుండా మాతృభాషలో ఉన్న మమకారాన్ని విద్యార్థులకు విడమరిస్తేనే భాష పై అభిమానం పెరుగుతుంది.

- కె. రాంమోహన్, విశ్రాంత తెలుగు అధ్యాపకుడు, గద్వాల

దారి కనుక్కోండి



జంబ్లింగ్ వర్డ్స్

1. LBIL ▶ ....
2. DEIS ▶ ....
3. WLLA ▶ ....
4. DERI ▶ ....

జంతర్ మంతర్

1. బంనుఅధం ▶ ....
2. తరంనిరం ▶ ....
3. లపాపొడి ▶ ....
4. చపందార ▶ ....

ఆకాశమే హద్దుగా..





నిండైన ఆత్మవిశ్వాసంతో.. ఏదైనా చేయగలను.. ఎప్పటికైనా సాధించగలను అని అడుగు ముందుకు వేస్తే... విధి వెక్కిరించినా.. సంకల్పంతో అనుకున్నది సాధిస్తే.. ఈ ప్రపంచమే నీకు సలామ్ చేస్తుంది. సమాజం కీర్తిస్తుంది. ప్రతి ఒక్కరూ నిన్ను చూసి స్ఫూర్తి పొందుతారు. పుట్టుకతోనే రెండు చేతులు లేకపోయినా ఏనాడూ అధైర్యపడలేదా చిన్నారి. వెనక్కి తిరిగి చూసుకోలేదు. ఐదేళ్లకే సైకిల్ నేర్చుకుని ఔరా అనిపించుకుంది రూత్ ఎవ్లిన్ ప్రాంకే.

ఆమె పేరు రూత్ ఎవ్లిన్ ప్రాంకే. పుట్టుకతోనే చేతులు లేవు. కానీ ఆ చిన్నారిలో పట్టుదల మాత్రం కొండంత ఉంది. ఏదైనా చేయగలను అనే ఆత్మవిశ్వాసం ఆమె సొంతం. అందరిలానే తాను అన్ని పనులు చేసుకోగలదు. బ్రష్ చేసుకుంటుంది, బొమ్మలకు రంగులేస్తుంది, హోంవర్క్ అయితే సరేసరి! అన్నం కూడా తింటుంది. ఇటీవలే తాను సైకిల్ రైడ్ చేయడం కూడా నేర్చుకుంది. వైద్యులు ప్రత్యేకంగా రూపొందించిన 'బ్రేసెస్' ఆధారంగా రూత్ సైకిల్ హ్యాండిల్ చేస్తుంది. అమెరికాలోని మిన్నసోటాలో రూత్ కుటుంబం ఉంటుంది.

రూత్ సంకల్పానికి ఆమే కారణం

జెస్సికా కాక్స్‌కు కూడా పుట్టుకతోనే రెండు చేతులు లేవు. జీవితంలో ఎన్నో అవరోధాలు దాటి తనకంటూ ఓ స్థానం సంపాదించుకున్న ధీర వనిత ఆమె. ప్రపంచంలోనే తొలి 'ఆర్మ్‌లెస్ ఎయిరోప్లేన్ పైలట్'గా చరిత్ర సృష్టించింది. గ్రాడ్యుయేట్ డిగ్రీతో పాటు, తైక్వాండోలో బ్లాక్ బెల్ట్ సాధించింది. మోటివేషన్ స్పీకర్‌గా ఎంతోమందిలో స్ఫూర్తినింపుతోంది. 'దివ్యాంగుల'కు మెంటర్‌గా వ్యవహరిస్తోంది. పియానో అద్భుతంగా ప్లే చేస్తుంది. జెస్సికా జీవితకథ 'రైట్ ఫుటెడ్' పేరుతో డాక్యుమెంటరీగా వచ్చింది. రూత్ తల్లి కర్లీన్ 'జెస్సికా' గురించి చెప్పడంతో రూత్ ఆలోచనల్లో ఎంతో మార్పు వచ్చింది. ఆ చిన్నారి ఆ రోజు నుంచి జెస్సికాను కలవాలని ఉవ్విళ్లూరింది.

కల ఫలించింది.



కర్లీన్ తన కూతురు కోరిక తీర్చడానికి జెస్సికా గురించి గూగుల్‌లో ఎంతో శోధించింది. జెస్సికా ఫేస్‌బుక్ అకౌంట్ తెలుసుకుని తనతో మాట కలిపింది. తన కూతురు పరిస్థితి గురించి జెస్సికాకు వివరించింది. ఆ చిన్నారి కోరికనూ తెలియజేసింది. రూత్ ను కలవడానికి జెస్సికా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అంతే కూతురిని తీసుకుని కర్లీన్ అరిజోనాకు బయలుదేరింది. రూత్ కల ఫలించే సమయం రానే వచ్చింది. రూత్ కు వంద అడుగుల దూరంలో జెస్సికా నిలుచుంది. ఒకరినొకరు చూసుకున్న ఆ ఇద్దరూ కొన్ని సెకన్ల పాటు నిశ్శబ్దంగా ఉండిపోయారు. రూత్ , జెస్సికా దగ్గరికి ఆప్యాయంగా పరుగెత్తింది. చేతులు లేకపోతేనేం.. ప్రేమతో ఇద్దరూ ఆలింగనం చేసుకున్నారు. ఈ ఫొటో నెట్‌లో ప్రస్తుతం వైరల్‌గా మారింది.

'రూత్ ను చూడగానే నా చిన్నతనం గుర్తుకు వచ్చింది. నన్ను నేను మరోసారి తనలో చూసుకున్నాను. ఎంతో దూరం ప్రయాణించి నన్ను కలవడానికి వచ్చారు. ఆ ప్రేమను మాటల్లో చెప్పలేను. రూత్ ను నాతో ఎంతో ఆప్యాయంగా మాట్లాడింది. "నువ్వు నడిపే ఎయిర్‌ప్లేన్ ఏదీ" అని అడిగింది. వెంటనే తనను అక్కడికి తీసుకువెళ్లాను. అది చూసి రూత్ ఎంతో ఆనందించింది.'

- జెస్సికా కాక్స్

మీకు తెలుసా?



ఇంగ్లాండ్‌కు 600 ఏళ్లపాటు 'ఫ్రెంచ్' అధికార భాషగా కొనసాగింది.

టంగ్ ట్విస్టర్స్

1. A big black bug bit a big black bear and made the big black bear bleed blood.
2. Larry Hurley, a burly squirrel hurler, hurled a furry squirrel through a curly grill.
3. The king would sing, about a ring that would go ding.
4. National Sheepshire Sheep Association

ఔనా!



కవలలకు కూడా వేలిముద్రలు ఒకేలా ఉండవు.

సూక్తి

ఏ పనిలోనైనా అత్యుత్తమ ప్రదర్శన చూపించు. అప్పుడు ఒక విజయం మరో విజయానికి పునాదిగా నిలుస్తుంది.



నవ్వుల్ నవ్వుల్

శ్రీధర్ : అలా వర్షంలో తడిసి వచ్చేకంటే ఓ గొడుగు కొనుక్కొని రావచ్చు కదా!

మిస్టర్ మేధావి : కొన్నాను. కొత్తది కదా.. తీస్తే తడిసిపోతుందని... వాడలేదు.

శ్రీధర్ : !!!!!!!!

చెప్పగలరా?

చీరలో ఉన్నా కానీ
మూరలో లేను
కరువులో ఉన్నా కానీ
ఎరువులో లేను
తాటిలో ఉన్నా కానీ
తారులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో
చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : చీకటి

జంతర్‌మంతర్:
1. అనుబంధం 2. నిరంతరం
3. పాలపొడి 4. పంచదార

జంబ్లింగ్ వర్డ్స్:
1. BILL 2. SIDE
3. WALL 4. RIDE

చుక్కలు కలపండి



The new Chairman of Railway Board?

Current Affairs & GK



A. Ravi Prakash Reddy
Senior Faculty

1. **Who is the winner of World Food Prize for 2017?**
1) David Grossman
2) Alvin Carl Plantinga
3) Yves Meyer 4) Akinwumi Adesina
5) None of these

2. **Find the correct statement?**
1) Ram Nath Kovind is the 14th President of India, assumed office on 25 July 2017.
2) Venkaiah Naidu is the 13th Vice-President of India, assumed office on 11 August 2017.
3) Justice Dipak Mishra is the 45th Chief Justice of India, assumed office on 28 July 2017.
4) Achal Kumar Jyoti is the 21st Chief Election Commissioner of India, assumed office on 6 July 2017. 5) All of the above

3. **Shanghai Cooperation Organisation (SCO) summit 2017 was held in Astana, Kazakhstan. Who is the President of Kazakhstan?**
1) Nursultan Nazarbayev
2) Almazbek Atambayev
3) Emomali Rahmon
4) Shavkat Mirziyoyev 5) None of these

